జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 233 | హైదరాబాద్, జూన్ 12 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# యోగీ ఢిల్లీ పర్యటన అందుకేనా..?




న్యూఢిల్లీ, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:గత కొన్ని రోజులుగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం మధ్య గొడవలు జరుగుతున్నాయి. రాజకీయ వర్గాల్లో దీనికి కారణం ఉత్తరప్రదేశ్‌లో నాయకత్వ మార్పు, క్యాబినెట్ విస్తరణ అని చెప్తున్నప్పటికీ, అసలు కథ మరొకటి వెలుగులోకి వస్తున్నది. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి ప్రత్యేక పూర్వాంచల్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకత్వం ఆలోచిస్తున్నట్లు ఢిల్లీ, యూపీ వర్గాలు తెలిపాయి. ఇదే విషయంపై చర్చించేందుకు యోగి ఆదిత్యనాథ్ గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేసి ప్రధానమంత్రి మోదీతోపాటు హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాలతో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. యూపీ ఎన్నికలపై అమిత్‌షా ప్రత్యేక దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాలు చెప్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సన్నిహితుడు, మాజీ బ్యూరోక్రాట్ అయిన ఏకే శర్మను ఉత్తరప్రదేశ్‌కు పంపి అతడిని శాసనమండలి సభ్యుడిగా చేయడం కూడా దీనికి ముడిపడి ఉన్నట్లుగా తెలుస్తున్నది. ప్రధాని పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో కొరోనా నిర్వహణ పనులను శర్మ కొంతకాలంగా చూస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వ్యాక్సిన్ అందకపోవడం, ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం, అభివృద్ధి లేకపోవడం వంటి కారణాలతో వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు మందగించి పోయాయి. దాంతో రాష్ట్రాన్ని రెండు లేదా మూడు ముక్కలుగా చేసి మరోసారి అక్కడ తమ హవా తగ్గలేదని నిరూపించుకోవాలన్న పనిలో బీజేపీ నిమగ్నమై ఉన్నది.

**25 జిల్లాలు, 125 అసెంబ్లీ సీట్లు..!**

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం,

(మిగతా.. 2లో..)

## పెట్రోల్, డీజిల్ ధర పెంపుకు మోదీ ప్రభుత్వమే కారణం:ఉత్తమ్



హైదరాబాద్, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:ఏఐసీసీ పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ ధరల తగ్గించాలని ఆందోళన చేపట్టామని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాల కారణంగా దేశ వ్యాప్తంగా పెట్రోల్ ధర 100కు చేరిందన్నారు. పెట్రోల్ ధర ఏడాది నుండి 25 రూపాయలు పెరిగిందని..దీనికి కారణం మోదీ ప్రభుత్వమే అని వ్యాఖ్యానించారు. సుమారు 43 సార్లు ధరలను పెంచారన్నారు. యూపీఏ ప్రభుత్వంలో 52,000 కోట్లు మాత్రమే ఉందని... రూ. 2014లో 72 వేల కోట్లు ఎన్డీయేలో పెంచిందన్నారు. అంతర్జాతీయ చమురు ధరలు తగ్గుతుంటే ఇక్కడ ఎక్సైజ్ సుంకం భారీగా పెరిగిందని తెలిపారు. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీ భారీగా పెంచుతూ పేదల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. 2013లో 31 శాతం రాష్ట్ర పన్ను ఉండేదని అన్నారు. ఈ స్థాయిలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంపై కాంగ్రెస్ ఆందోళన చేస్తున్నామన్నారు. వెంటనే వీటిని తగ్గించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.



## కేంద్రాన్ని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించట్లేదు?: జగ్గారెడ్డి

సంగారెడ్డి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏడేళ్లలో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని కాంగ్రెస్ సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ.. పెట్రోల్, డీజిల్ ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాన్ని సీఎం కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదు? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. టీఆర్ఎస్, బీజేపీల మధ్య అంతర్గత అవగాహన ఉందని జగ్గారెడ్డి అన్నారు.

## సీజేఐ ఎన్వీ రమణకు స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్

హైదరాబాద్,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: రాజ్‌భవన్‌లో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వాగతం పలికారు. అనంతరం ఎన్వీ రమణ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా ఎన్వీ రమణ పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చారు. మూడు రోజులపాటు రాజ్‌భవన్ అతిథి గృహంలో బస చేయనున్నారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎన్వీ రమణకు తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ హిమా కోహ్లీ, మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్, ఎమ్మెల్యేలు, సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ఇవాళ ఉదయం జస్టిస్ ఎన్వీ రమణ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో సతీసమేతంగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.





## హరిత హారం పై సీఎస్ సమీక్ష

హైదరాబాద్,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో హరితహారం కార్యక్రమం పురోగతి పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి హరితహారం కోసం అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈసారి హరితహారంలో మల్టీ లెవెల్ అవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలు, (మిగతా.. 2లో..)

## నాలాల పై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం-తలసాని



హైదరాబాద్,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాలాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈమేరకు త్వరలో నాలాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్నారు. శుక్రవారం వర్షాకాల కాల ప్రణాళిక పై జీహెచ్ఎంసి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి మహమూద్‌అలీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నాలాల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ఈసారి అలా కాకుండా నాలాల పూడిక తీత పనులు ముమ్మరంగా జరరగుతున్నాయని తెలిపారు. అలాగే నాలాలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. నాలాలపై ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారికి (మిగతా.. 2లో..)

## దేశంలో అగ్రగామిగా తెలంగాణ: కవిత



నిజామాబాద్,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెడుతోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

(మిగతా.. 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | |
|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046, 7660027696, 7660027664 |
| Vijayawada | 76600 27670, 900062111 |
| Tirupathi | 94400 77239 |
| Bapatla | 94403 20562 |
| Ponnur | 99089 91763 |
| Cherukupalli | 79958 56068 |
| Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# కులానికో మంత్రి.... వర్గానికో ఎమ్మెల్యే..!

## గులాబీ ఈపరేషన్ హుజూరాబాద్

కరీంనగర్, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:హుజూరాబాద్ ఉప ఎన్నికలో గెలిచేందుకు టీఆర్ఎస్ పార్టీ ఇప్పటి నుంచే ప్లాన్ చేస్తోంది. కేసీఆర్, కేటీఆర్? మినహా.. మంత్రుల్లో సగం మందికి పైగా అక్కడే మోహరించేలా వ్యూహరచన చేస్తోంది. సీఎం కేసీఆర్ నేరుగా ఉప ఎన్నిక వ్యవహారాలను కో ఆర్డినేట్ చేయనున్నారు. మంత్రి హరీశ్‌రావు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్‌కుమార్ ఎన్నికల ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. హుజూరాబాద్?లో మెజార్టీ కులాలను కో ఆర్డినేట్ చేయడానికి ఆ కులానికి చెందిన టీఆర్?ఎస్? ముఖ్య నేతలను రంగంలోకి దించనున్నారు. వారికి తోడ్పాటుగా ఒక మంత్రికి బాధ్యతలు అప్పగించనున్నారు. ఆయా కులాలతో పార్టీ ఇన్‌చార్జులు మొదట సమావేశమై టీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని కోరుతారు. తర్వాత ఇన్‌చార్జ్?గా ఉన్న మంత్రులు వారి డిమాండ్లు తీర్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ముదిరాజ్ ఓటర్లకు ఎంపీ బండ ప్రకాశ్, ఎస్సీలకు ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, ఓసీల బాధ్యతలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఇప్పటికే అప్పగించారు. బీసీ కులాలను మంత్రి గంగుల కో ఆర్డినేట్ చేయాలని సూచించారు.. కులానికి ఒక మంత్రి, మరొక సీనియర్ నేతను ఇన్‌చార్జులుగా నియమించనున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల బాధ్యతలను ఐదుగురు మంత్రులకు అప్పగించారు. సగానికిపైగా కేబినెట్‌ను హుజూరాబాద్‌లోనే మోహరించాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఉద్యమ నేతలందరికీ బైపోల్ టాస్క్ అప్పగించారు. ఎన్నిక పూర్తయ్యే వరకూ వారంతా మరో పని ముట్టుకోవద్దని అధినేత తేల్చిచెప్పారు. హుజూరాబాద్? ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఒకటి, రెండు రోజుల్లో తన రాజీనామా లెటర్?ను స్పీకర్?కు అందించనున్నారు. దానికి ఆమోదం లభించగానే ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. కరోనా థర్డ్ వేవ్ ప్రభావం లేకుంటే నిర్దేశిత గడువులోగానే ఉప ఎన్నిక జరిగే అవకాశముంది. రెండు దశాబ్దాలుగా హుజూరాబాద్? నియోజకవర్గంలో ముఖ్య నేతగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈటలనే ఉండటంతో టీఆర్?ఎస్? క్యాడర్ కొంత ఆయన వైపు మొగ్గుతోంది. ఎన్నికల్లో నెగ్గాలంటే కార్యకర్తలను పార్టీ వైపు తిప్పుకోవడంపైనే దృష్టి పెట్టాలని టీఆర్?ఎస్? లీడర్లకు అధినేత కేసీఆర్ సూచించారు. దీంతో బూత్ కమిటీల నియామకంపై మంత్రి హరీశ్‌రావు నజర్ వేశారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని బూత్‌లకు కమిటీలు వేయాలని ఆదేశించారు.

(మిగతా.. 2లో..)

# దక్షత గ్రూప్ సేవలు అభినందనీయం: సిపివి.సత్యనారాయణ

### స్వర్గీయ కర్ణబత్తుల రాజేశ్వర్ రావు జ్ఞాపకార్థం జర్నలిస్టులకు కోవిడ్ సేఫ్టీ కిట్స్ పంపిణీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జులై 11, ప్రజాపాలన :దక్షత గ్రూప్ గృప్ సేవలు అభినందనీయమని రామగుండం పోలీస్ కమీషనర్ వి. సత్యనారా యణ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కు చెంది న దక్షత గ్రూప్ సహాకారంతో స్వర్గీయ కర్ణబత్తుల రాజేశ్వర్ రావు జ్ఞాపకార్థం దక్షత గ్రూప్ డైరెక్టర్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో నిస్థానిక ఐబి భవన్ ఆవరణలో జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కోవిడ్ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి జర్నలిస్టులకు మాస్కులు, శానిటైజర్స్, ఫేస్ షీల్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో హెల్త్, పోలీస్ శాఖలతో పాటు పాత్రికేయులు తమ విధులు నిర్వహిస్తున్నారన్నారు. తమ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సమాచారం చేరవేయడంలో జర్నలిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రపంచ మానవాళిని వణికిస్తున్న కరోనా వైరస్ బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో జర్నలిస్టు లకు కోవిడ్ సేఫ్టీ కిట్స్ అందించిన దక్షత గ్రూప్ నిర్వాహకులను సిపి అభినందించారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు తప్పనిసరిగా కోవిడ్ నుండి రక్షణకు మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, తరచుగా శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకోవాలని ఆయన సూచించా రు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏసీపీ అఖిల్ మహాజన్, పట్టణ సిఐ ముత్తి లింగయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్, దక్షత గ్రూప్ ఛైర్మన్ కర్ణబత్తుల సుధాకర్ రావు, చంద్రశేఖర్, టియుడబ్ల్యుజె జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ దాసరి ఉమేష్, మంద అశోక్ గౌడ్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సర్కిల్ ను తొలగించి ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలి:చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్



బెల్లంపల్లి జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని కొత్త బస్టాండ్ మూలమలుపు వద్ద మెయిన్ రోడ్ లో ఏర్పాటుచేసిన సర్కిల్ ను తొలగించి ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ తెలిపారు. శుక్రవారం నాడు ఆమె సర్కిల్ వద్ద మాట్లాడుతూ కొత్త బస్టాండ్ మూలమలుపు వద్ద మెయిన్ రోడ్డు పై ఉన్న సర్కిల్ వద్ద ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు సర్కిల్ ను తొలగించి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆమె ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు, గతంలో అనేక ప్రమాదాలు జరిగి ఫిర్యాదులు అందాయని వెంటనే సర్కిల్ ని తొలగించి ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆమె సంఘటనా స్థలాన్ని పరిశీలించి మున్సిపల్ కమిషనర్ జంపాల రజితకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత, మున్సిపల్ వైస్ చైర్మన్ బి, సుదర్శన్ రెండో వార్డు కౌన్సిలర్ అప్సర్, తెరాస నాయకులు జక్కుల శ్రీధర్, ఎంసిపిఐయు నాయకులు సబ్బని కృష్ణ పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి

### పోలీస్ స్టేషన్ ముందర నిరసన తెలిపిన యువకుడు




బెల్లంపల్లి జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి:తనపై దాడి చేసిన నిందితులను ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన నిందితులను స్వేచ్ఛగా వదిలేసి చర్యలు తీసుకోవడం లేదని రాజశేఖర్ అనే యువకుడు న్యాయం కావాలి అంటూ స్థానిక వన్టౌన్ పోలీస్టేషన్ ముందట శుక్రవారం నాడు నిరసన తెలిపారు. ఇటీవల ఒక అమ్మాయి ప్రేమ వ్యవహారంలో తనకు సంబంధం ఉందంటూ దాడి చేసి కొట్టిన నిందితులపై గత ఐదు రోజుల క్రితం ఫిర్యాదు చేసిన వారిని స్వేచ్ఛగా వదిలేసి చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే వారిని అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నిరసన తెలపడం బెల్లంపల్లిలో చర్చనీయాంశంగా మారింది.

## జర్నలిస్టు రఘు అక్రమ అరెస్టుపై జర్నలిస్టు సంఘాల నిరసన




కూకట్ పల్లి :(ప్రజాపాలన )జర్నలిస్ట రఘు అక్రమ అరెస్టను నిరసిస్తూ పలు జర్నలిస్ట సంఘాలు శుక్రవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కు వద్ద ఆందోళన చేపట్టాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ), హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్ (హెచ్ యూజే) తదితర జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టు రఘును వెంటనే విడుదల చేయాలని, రఘు పై బనాయించిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని, జర్నలిస్టు రఘు అరెస్టులో రౌడీల్లా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య లు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛలు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లోపాలను, గిరిజనుల పోడు భూముల ఆక్రమణలను వెలికితీసేందుకు ప్రయత్నించిన జర్నలిస్టు రఘుపై అక్రమ కేసులు బనాయించి దౌర్జన్యంగా అరెస్టు చేసి జైల్లో పెడతారా? అని వారు ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ఇప్పుడున్న పాలకుల పాత్ర కంటే జర్నలిస్టుల పాత్ర ఎక్కువగా వుందన్న విషయం మరిచి పోయి జర్నలిస్టులను అణిచివేయడానికి పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. రఘును వెంటనే విడుదల చేయాలని, రఘుపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సభ్యులు మెరుగు చంద్రమోహన్, పద్మనాభరావు, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, కార్యదర్శి ఏవీఎన్ రావు, సలీమా, కె. పాండురంగారావు, హెచ్ యూజే అధ్యక్షులు ఈ. చంద్రశేఖర్, కార్యదర్శి నిరంజన్, ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యావపురం రవి, కోశాధికారి కళ్యాణ చక్రవర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బెలిదె అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపల్లి పద్మారెడ్డి, టీబీజేఏ నాయకులు అనిల్ కుమార్, రాజమణి, కూకట్ పల్లి నియోజకవర్గ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫెడరేషన్ ప్రతినిధి బృందం డీజీపీ కార్యాలయానికి వెళ్లి జర్నలిస్టు రఘు విడుదలకై డీజీపీ మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి: మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



బెల్లంపల్లి జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి: పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను .వెంటనే తగ్గించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి డిమాండ్ చేశారు. చమురు ధరల పెంపు ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర, కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం స్థానిక రైల్వే స్టేషన్ ఏరియాలోని పెట్రోల్ పంపు వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వాలు చేసే పనులు ప్రజలకు సహాయకారిగా ఉండాలి కానీ ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఈ విధంగా వుండకూ దదని అన్నారు. పెంచిన డీజిల్ , పెట్రోల్ ధరలతో వ్యవసాయ రంగం, చిన్న పరిశ్రమలు, చిల్లర వ్యాపారాలపై తీవ్ర ప్రబావం పడుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చమురు ధరలు తగ్గించడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గించి ప్రజల మన్ననలు పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ మునిసిపల్ చైర్మన్ మతమారి. సూరిబాబు, రాష్ట్రం మహిళ ప్రధాన కార్యదర్శి రొడ్డ.శారద,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముడిమడుగుల. మహేందర్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ హరీష్, మాజీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎనగందుల.వెంకటేష్, మాజీ కౌన్సిలర్ చింతపండు శ్రీనివాస్,రొడ్డ,శ్యామ్,మహిళ టౌన్ ప్రెసిడెంట్ మిణుగు సరోజ, ఎఎస్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాస్, ఎ ఎస్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజలింగ్,రామ్మోహన్, రామగిరి శ్రీనివాస్,గాలి శ్రీనివాస్,తోట మధు,జి. శ్రీనివాస్, దాసరి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న ముగ్గురి పై పి.డి యాక్ట్ కేసు నమోదు



బెల్లంపల్లి జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండవ టౌన్ తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ల పరిధిలో కల్తీ నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేస్తున్న పలువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సిఐ కే జగదీష్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్తీ నకిలీ విత్తనాలు సరఫరా పై నిఘాపెట్టిన పోలీసు బృందం పత్తి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పూస సుబ్బారావు, చౌదరి దినేష్,లు తమ అనుచరులను ఏజెంట్ గా నియమించుకొని జిల్లాలోని అమాయక రైతులకు నకిలీ పత్తి విత్తనాలు నిజమైన మరియు ప్రభుత్వ ఆమోదిత పత్తి విత్తనాలుగా నమ్మించి అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారని వీటి ద్వారా రైతులు మోసపోయి దిగుబడి రాక నష్టపోయి మానసికంగా కృంగిపోయి కనీస పెట్టుబడి రాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వీటిని అరికట్టడానికి పోలీస్ శాఖ ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో వీరిని హెచ్చరించి కేసులుపెట్టిన మార్పు రాకపోవడంతో పి.డి యాక్ట్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.రైతుల కష్టాన్ని దోచుకుంటూ అక్రమ వ్యాపారం చేస్తున్న వారు ఏ స్థాయిలో ఉన్న వదిలేది లేదని దొరికిన ప్రతి ఒక్కరిపై పీడీ యాక్ట్ నమోదుచేసి జైలుకు పంపడం ఖాయమని ఆయన హెచ్చరించారు, ఇప్పటికైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారు వారి పద్ధతి మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సి పి మాట్లాడుతూ నకిలీ కల్తీ విత్తనాల తయారీ అక్రమ సరఫరా చేస్తున్న నేరస్తుల పై పీడీ యాక్ట్ అమలు చేయుటకు కృషిచేసిన బెల్లంపల్లి ఏసీపి రెహమాన్ను, బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ ను, బెల్లంపల్లి టు టౌన్ ఎస్ఐ భాస్కర్ రావు,ను తాళ్ల గురజాల ఎస్ఐ బి, సమ్మయ్యను, నెన్నెల ఎస్సై రమాకాంత్ లను ఆయన అభినందించారు.

## నిషేధిత గుట్కాలు విక్రయిస్తే కఠినచర్యలు:బెల్లంపల్లి రూరల్ సి ఐ జగదీష్



బెల్లంపల్లి జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలో నిషేదిత పొగాకు ఉత్పత్తులైనా గుట్కాలను విక్రయించినట్లయితే కేసులు నమోదు చేయడమే కాకుండా పి.డి యాక్ట్ నమోదు చేస్తామని బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే, జగదీష్ అన్నారు. శుక్రవారం నాడు బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోనీ గ్రామాల్లో రామగుండం పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశానుసారం మంచిర్యాల డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, బెల్లంపల్లి ఏసీపి రెహమాన్ నేతృత్వంలో తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ పరిది లో గల అన్ని గ్రామాలలోని కిరణా షాప్ ల్లో ప్రభుత్వ నిషేధిత అక్రమ గుట్కా కొరకై తనికిలు చేసి, కిరణా షాప్ యజమానులను పిలిపించి ప్రభుత్వం నిషేధిత అక్రమ గుట్కా విక్రయిస్తే ఎంతటి వారైనా ఉపెక్సించేది లేదని, కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో నిషేధిత గుట్కా అమ్మిన కేసులలో ఉన్న ముగ్గురు వ్యక్తులను బైండ్ ఓవర్ చేసి, తహసిల్దార్ బెల్లంపల్లి వద్ద హాజరు పరిచామని, నిషేధిత గుట్కా ఎక్కడైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే ఆయా స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామనీ,ఎట్టి పరిస్థితుల్లో నిషేధిత గుట్కా లు అమ్మితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఆకస్మిక తనిఖీల్లో సి.ఐ జగదీష్ తో పాటు తాళ్ల గురిజాల ఎస్సై బి.సమ్మయ్య , ట్రైని ఎస్సైయం, గంగాధర్, పోలీస్ సిబ్బంది ఆకుల శ్రీనివాస్, మెరుగు విజయ్, జె.మహేందర్ లు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



జన్నారం జూన్ 11 ప్రజాపాలన : ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి తో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న కూడా దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలను రోజురోజుకు అడ్డగోలుగా పెంచుతున్నారని ఆక్షేపించారు. గత ఐదు నెలల లో నలభై మూడు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక అంశాలపై నిరంతరం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసి పుల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి రేండ్ల కూడా ఎంపీటీసీ కరుణాకర్ నాయకులు మేకల మాణిక్యం అల్లం వెంకట రాజం దోమల రమేష్ ఇమ్రాన్ ఖాన్ హేమంతు చారి పాల్గొన్నారు

## యోగీ ఢిల్లీ పర్యటన అందుకేనా..?

(మొదటి పేజీ తరువాయి)

గోరఖ్‌పూర్ సహా 23 నుంచి 25 జిల్లాలను పూర్వాంచల్ రాష్ట్రంగా ఏర్పాటు చేయవచ్చు. ఇందులో 125 అసెంబ్లీ సీట్లు కూడా ఉంటాయి. అయితే, ఈ అంశాలపై యోగి శిబిరం అంగీకరించడం లేదని చెప్తున్నారు. విశేషమేమిటంటే, ప్రత్యేక పూర్వంచల్, బుందేల్‌ఖండ్, హరిత్ ప్రదేశ్ రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతున్నది. పూర్వాంచల్ అభివృద్ధి కోసం యోగి ప్రభుత్వం 28 జిల్లాలను ఎంపిక చేసి కార్యక్రమాలను చేపడుతున్నది. ఈ ప్రాంతంలో 2017 ఎన్నికల్లో బీజేపీ 115 సీట్లు గెలుచుకున్నది. అంతకుముందు 1991 లో తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో కూడా బీజేపీ ఈ ప్రాంతంలో 82 సీట్లలో గెలిచి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక్కడి 10 జిల్లాల్లో బీజేపీ వెనుకబడి ఉన్నది. బీజేపీకి అనుకూలమైన ఓటు బ్యాంకు లేకపోవడం వల్లనే ఆ 10 జిల్లాల్లో ఎక్కువ సీట్లను కైవసం చేసుకోలేకపోతున్నదని నిపుణులు చెప్తున్నారు. పూర్వంచల్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే యోగి బలమైన కోట గోరఖ్‌పూర్ కొత్త రాష్ట్రంలో వస్తుంది. యోగి 1998 నుంచి 2017 వరకు ఐదు సార్లు గోరఖ్‌పూర్ నుంచి లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. గోరఖ్‌పూర్ కేంద్రంలో ఉన్న గోరక్షపీఠ్ మహంత్‌గా యోగి ఉన్నారు.

## హరిత హారం పై సీఎస్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

పల్లె ప్రకృతివనాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అ?ధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్‌చీఫ్‌సెక్రటరీ శాంతికుమారి, అటవీశాఖ పీసీసీఎఫ్ శోభ, మున్సిపల్‌శాఖ కార్యదర్శి అరవింద్‌కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్, పంచాయితీరాజ్‌శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

## నాలాల పై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం-తలసాని

(మొదటి పేజీ తరువాయి)

డబుల్‌బెడ్‌రూం ఇళ్లనుకేటాయిస్తామని తర్వాత ఇక్కడి నుంచి వారిని తరలిస్తామన్నారు. నగరంలో 1,368 కి.మీ. మేరకు నాలాల అభివృద్ధి జరుగుతోందని మంత్రి తెలిపారు. మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో త్వరలోనే నాలాలపై వర్క్‌షాప్ నిర్వహిస్తామని చెప్పారు. ఓపెన్ నాలాల్లోని పూడికను మిషనరీ సహాయంతో తొలగిస్తున్నట్టు తెలిపారు. నాలాలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని హెచ్చరించారు.

## దేశంలో అగ్రగామిగా తెలంగాణ: కవిత

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం కవిత మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను టీఆర్ఎస్ దేశవ్యాప్తంగా తెలియజేస్తోందన్నారు. ప్రతి జిల్లాలో టీఆర్ఎస్ నూతన కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అన్ని జిల్లాల్లోని కార్యకర్తలకు టీఆర్ఎస్ కార్యాలయాలు అండగా ఉంటాయని కవిత తెలిపారు. ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని కవిత మండిపడ్డారు.

## కులానికో మంత్రి.... వర్గానికో ఎమ్మెల్యే..!

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో ముందు నుంచి పనిచేసిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలే ఫ్రంట్ లైన్‌లో ఉండి పనిచేయాలని టీఆర్?ఎస్? చీఫ్? కేసీఆర్? క్లారిటీ ఇచ్చారు. ఉద్యమకారుడైన ఈటల రాజేందర్?ను ఎదుర్కొనేందుకు బీటీ బ్యాచ్‌ను ప్రయోగిస్తున్నారనే విమర్శరాకుండా జాగ్రత్త పడుతున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పార్టీలో చేరిన వాళ్లను సెకండ్ రోలో ఉండి పనిచేయాలని కేసీఆర్ సూచించారు. ఇన్‌చార్జుల నియామకంలోనూ ఇదే ఫార్ములా పాటించాలని ఆదేశించారు. ఒక్కో మండలానికి నలుగురు నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలను ఇన్‌చార్జులుగా నియమించనున్నారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేసిన వెంటనే ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలోనే ఆ ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తర్వాత బూత్ కమిటీ బాధ్యులు ప్రతి ఓటరును కలవాలి. పోలింగ్ తేదీ వరకు బూత్ ఇన్‌చార్జులు ఓటర్లతో టచ్‌లో ఉండాలి. ఆయా గ్రామాలు, మండల ఇన్‌చార్జులుగా ఉన్న నేతలు బూత్ కమిటీ బాధ్యులతో కో ఆర్డినేట్ చేసుకోవాలని కేసీఆర్? సూచించారు. ప్రత్యర్థికి ఎవరెవరు మద్దతు తెలుపుతున్నారు, వారిని ఎలా దారిలోకి తెచ్చుకోవాలనే దానిపై ఇంటెలిజెన్స్ కానిస్టేబుళ్ల సేవలను వినియోగించుకుంటున్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాటు చేయకుండా పోలింగ్ తేదీ వరకు ఇన్‌చార్జులు వ్యవహరించాలని కేసీఆర్ తేల్చిచెప్పారు. తాను ఎప్పటికప్పుడు బైపోల్ ఇన్‌చార్జిలతో మాట్లాడుతానని, గ్రౌండ్‌లోనే ఉండి పనిచేయాలని ఆయన ఆదేశించారు. హుజూరాబాద్‌లో మొత్తం 2.05 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇందులో బీసీలు 1.02 లక్షలు. ఓసీ ఓటర్లు 40 వేలు, ఎస్సీ ఓటర్లు 52 వేలు, ఎస్టీ ఓటర్లు 2 వేలకుపైగా, మైనార్టీ ఓటర్లు 9 వేల మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో సగం మంది ఉన్న బీసీలపైనే టీఆర్ఎస్ ప్రధానంగా ఫోకస్ పెట్టింది. మెజార్టీ కులాలైన పద్మశాలి, ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ, యాదవ, ఇతర బీసీ కులాల ఓట్లు టీఆర్ఎస్‌కు పడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆ కులాలకు చెందిన పార్టీ సీనియర్ నేతలను ఇక్కడ రంగంలోకి దించనున్నారు. పద్మశాలి ఓటర్లను గులాబీ పార్టీ వైపు తిప్పుకునేందుకే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణను పార్టీలోకి ఆహ్వానించారనే చర్చ సాగుతోంది. ఈటల బలమైన బీసీ నేత కావడంతో ఆయా సామాజికవర్గాల నేతలతోనే ఆయనకు చెక్ పెట్టాలని టీఆర్?ఎస్? ప్లాన్? చేస్తోంది.

## జాతీయ ఉపకార వేతనాలకు కవల పిల్లల ఎన్నిక



జన్నారం జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి :మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన ఇద్దరు కవల పిల్లలు జాతీయ ఉపకారవేతనాలకు ఎంపిక కాబడిన ట్లు ఆ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. సాత్విక్ జిల్లా మొదటి ర్యాంకు సాధించగా రుత్విక్ జిల్లా రెండవ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. కాగా కవలలు ఇద్దరూ జిల్లా ప్రథమా ద్వితీయ స్థానాలు సాధించి జాతీయ ఉపకారవేతనాలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ ఉపాధ్యాయులు హర్షం వెలిబుచ్చారు.

# పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



గుమ్మడిదల, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై బొంతపల్లి గ్రామ పరిధిలోని హెచ్పి పెట్రోల్ బంక్ లో ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ సీనియర్ నాయకులు సోలక్పల్లి అడ్వకేట్ శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఏఐసిసి పిలుపు మేరకు పెట్రోలు డిజిలు ధరలు తగ్గించాలని ధర్నా నిర్వహించమన్నారు,అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సరికాదని మండిపడ్డారు,అర్ధాంతరంగా ఇలా పెట్రోల్ డీజిల్ ధరల పెంచడం వల్ల సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రభుత్వాలను ప్రశ్నించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్ది వీరా రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ ధరలు ఎన్నడూ లేనివిధంగా ఇలా రెండింతలు పెంచడం సరి కాదని, కాంగ్రెస్ పార్టీ హయాంలో కేవలం ఐదు నుంచి పది పైసల పెంచితేనే ధర్నాలు రాస్తారోకోలు చేపట్టిన ఈ ప్రభుత్వాలు ఇప్పుడు ఇష్టానుసారంగా ధరల పెంచుతూ వెుండి వైఖరితో వ్యవరిస్తున్నారని,ప్రజలకు సరైన సమాధానం తెలపాలని డిమాండ్ చేశారు. వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోతే దేశవ్యాప్తంగా భారీ ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దోమడుగు గ్రామ ఎం పి టి సి గోవర్ధన్ గౌడ్, దోమడుగు గ్రామ విలేజ్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, అన్నారం గ్రామ సీనియర్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు కావలి శంకర్ యాదవ్, పుట్ట నర్సింగ్రావు , మైపాల్ రెడ్డి మల్లేష్, గ్రామ వార్డు సభ్యుడు వినోద్, కే యెస్ జి యువసేన సభ్యుడు సుధాకర్, కానుకుంటా గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్, పెట్రోల్ గ్యాస్ పెరిగిన ధరలపై కాంగ్రెస్ నిరసన ధర్నాలు...

**స్పృహ తప్పిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం ఉద్రిక్తత**



జగిత్యాల, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏఐసిసి పిలుపు మేరకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పోలీసులకు కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కొత్త బస్టాండ్ చౌరాస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు రోడ్డుపై నిరసన తెలుపుతున్న తరుణంలో వారిని పోలీసులు అరెస్ట్ చేసే క్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో ఎమ్మెల్సీ స్పృహ తప్పడంతో ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో నినాదాలు చేశారు. కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో కాంగ్రెస్ శ్రేణులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ కారేక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వద్లూరి లక్ష్మణ్ కుమార్ బండ శంకర్ కౌన్సిలర్లు నక్క జీవన్ కల్లేపల్లి దుర్గయ్య గిరి నాగభూషణం గుండ మధు రఘువీర్ కట్టశివ ఎలగందుల కిరణ్ గాజుల రాజేందర్ సిరాజోద్దీన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్క్,ఓపెన్ జిమ్ముకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద పార్క్ మరియు ఓపెన్ జిమ్ము పనులకు ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనంతో పాటు ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వమని పట్టణ ప్రగతి నిధుల నుండి 37 లక్షలతో పార్కు నిర్మాణానికి 25 లక్షలు ఓపెన్ జిమ్ముకు 12 లక్షలతో ఏర్పాటు చేసిన వ్యాయామశాలను ప్రారంభించారు. నేటి మానవ జీవితంలో వ్యాయామం అత్యంత ముఖ్యమని పార్కులలో పచ్చదనంతో పాటు వ్యాయామాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్కులలో విశాలమైన ప్రదేశాల్లో ఓపెన్ జిమ్ములను నిర్మిస్తుందని పట్టణ ప్రజల కోసం రానున్న రోజుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ బాలె లతశంకర్ కౌన్సిలర్లు కొ-ఆప్షన్ మెంబర్లు మున్సిపల్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి



పరిగి 11 జూన్ ప్రజా ప్రధాన ప్రతినిధి : ఏఐసిసి మరియు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బిజెపి టిఆర్ఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని పెరిగిన ధరలను తగ్గించాలని కోరుతూ పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్నెగూడ పెట్రోల్ పంపు ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ధర్నా చేస్తున్న నాయకులను చన్గోముల్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ కార్యక్రమంలో పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ .వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ మంచన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి. పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యు భాస్కర్ .డిసిసి ఉపాధ్యక్షులు షకీల్ భాయ్. మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజీమ్ పటేల్ .మైనార్టీ యువ నాయకులు ఖలీల్ .రాజీవ్ యువశక్తి అధ్యక్షుడు సత్తార్ భాయ్ మిర్జాపూర్ సర్పంచ్ హైమద్ భాయ్. మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మోహిన్ పాష. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి .యు రాంచందర్. సోషల్ మీడియా కన్వీనర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు శంకుస్థాపన



మధిర, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలానికి చెందిన రాయపట్నం, నిదానపురం, వంగవీడు, మడుపల్లి, దెందుకూరు గ్రామాలకు చెందిన 1,03,000/- రూపాయల విలువ చేసే 5 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారుబాలసాని లక్ష్మీనారాయణ గారు ద్వారా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రావురి శ్రీనివాస రావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ చావ వేణు, కొన నరేందర్ రెడ్డి, వీర రెడ్డి,బాధ కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్, ఓంకార్, సర్వయ్య, తిమోతి, లబ్ధిదారుడు, తదితర పార్టీ మండల గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుని రోడ్డుకు శంకుస్థాపన చేసిన జిల్లా పరిషత్ చైర్మన్...లింగాల కమల్ రాజు మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సర్పంచ్ రావూరి శివనాగకుమారి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణలో ప్రతి పల్లె అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. గ్రామాలలో కొన్ని లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పల్లెల అభివృద్ధితోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న జర నర్సేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చితరు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు,సిద్దినేని గూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ చావా వేణు, సర్పంచ్ అన్నం గోపాల్ రావు, తాటికొండ వెంకటేశ్వరరావు, నిదానపురం సర్పంచ్ బాధకృష్ణారెడ్డి, సెక్రటరీ అయులురి నరేందర్ రెడ్డి, తల్లపు రెడ్డి నాగిరెడ్డి, నాగవరప్పాడు ఎంపిటిసి తోక రాజరాజేశ్వరి, రావూరి రాము, బొల్లె దద్ద సుందర్రావు, ఆరవ వార్డు నెంబర్ పాకాలపాటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, గ్యాస్,డీజిల్,ధరలను వెంటనే తగ్గించాలి:సిపిఐ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: జూలూరుపాడు ప్రధాన సెంటర్ లో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ . గ్యాస్ .డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రధాన రహదారి పై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు రెట్టింపయ్యాయి అని వాటిని వెంటనే తగ్గించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రూపాయి రూపాయి చొప్పున పెంచుకుంటూ 100 కి పైగా పెట్రోల్ ధర కావడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, దేవినేని జనార్ధన్, , చెమట ముత్తయ్య, కాలసని నరసింహారావు, బెజవాడ సీతయ్య, కుక్కల బిక్షం, నరేష్, పరిటాల శ్రీను కృష్ణ, ఎలమందలు ,నాగరాజు, దుబాయ్, సమీర్, పవన్ అఖిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి,టిఆర్ఎస్ పార్టీలకు ప్రజలే గుణపాఠం చెబుతారు.... పొన్నెకంటి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: పెరిగిన పెట్రోల్. డీజిల్ .గ్యాస్ .నిత్యావసరాల .ధరలను కేంద్ర .రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని ఏఐసిసి పిలుపుమేరకు శుక్రవారం జూలూరుపాడు మండల హెడ్ క్వార్టర్ లో పెట్రోల్ బంక్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నెకంటి వీరభద్రం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యావసరాల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సామాన్య ప్రజలు బయటకు వెళ్లి పనులు చేసుకొని పరిస్థితిలో, పూట గడవని పరిస్థితి లో, ఉన్నారన్నారు, మరి అలాంటి వారిపై పన్నుల రూపంలో అధిక భారం మోపడం సరైనది కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ,ప్రభుత్వాలు పెంచిన ధరలను, పన్నులను, కరెంటు బిల్లులను, వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి కృష్ణయ్య, మందా బాబు, అచ్చయ్య, బొడ్డు కృష్ణయ్య,చెరుకుమల్లి నవీన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కరోనా టెస్టింగ్ క్యాంప్ ను పరిశీలిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాధురి

పరిగి 11 జూన్ ప్రజాపాలన ప్రతినిధి :కరోనా టెస్టింగ్ క్యాంప్ ను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాధురి పరిశీలించారు. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గొడుగుని పల్లి గ్రామంలో కరోనా టెస్ట్ క్యాంపు ను ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె కోవిడ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 93 మందికి కరోనా పరీక్షలు నిర్వహిచగా ఇందులో 6 మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాధురి వెల్లడిచారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం...



జగిత్యాల, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండల్ దావన్ పల్లి గ్రామంలో ఈజిఎస్ నిధులైన 16 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 4 లక్షలతో సీసీ డ్రైనేజీకి భూమిపూజ 2 లక్షలతో బోర్ మోటార్ను ప్రారంభించి గ్రామ పంచాయతీ నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి గ్రామంలో నిర్మిస్తున్న డబల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి జడ్పీటీసీ అశ్విని జాదవ్ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ...

జగిత్యాల, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణం 1వ వార్డు విజయపురి కాలనిలో 14 వ ఆర్ధిక సంగం నిధులైన 5 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజి నిర్మాణానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతి ప్రసాద్ స్థానిక కౌన్సిలర్ కుసరి అనిల్ కుమార్ గట్టు సతీష్ డిఈ లచ్చిరెడ్డి ఏఈ అయూబ్ ఖాన్ ఇతర కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 12, జూన్ 2021

# అంతరాల సమాజానికి సంపద పంపిణీ చికిత్స

కరోనా మహమ్మారి ఏడాదిన్నర కాలంలో మన దేశంలో మూడు లక్షల మందిని బలితీసుకుంది. మరోపక్క ఈ విలయం కోటాను కోట్ల ప్రజల జీవనాన్ని కకావికలం చేసింది. ఈ పరిణామాల మీద తగిన చర్చ లేకుండా పోయింది. దేశంలో 50 కోట్లమంది ఉపాధి రంగంలో వుంటే అందులో 45కోట్లమంది (90శాతం) అసంఘటిత రంగంలోనే ఉన్నారు. అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీతో సహా అనేక సంస్థలు చేసిన సర్వేల ప్రకారం మధ్యతరగతిగా ఉన్న 3 కోట్ల మంది గత ఏడాది కాలంలో పేదరికంలోకి దిగజారారు. అసంఘటిత కార్మికుల సంపాదన తగ్గిపోవడంతో వీరిలో 40 శాతం మంది ఒక పూట భోజనంతో సరిపెట్టుకుంటున్నారు. గతంలో పొదుపు సొమ్ము చిల్లర ఆస్తులు అమ్మేసుకుంటున్నారు. స్థానిక వడ్డీ వ్యాపారుల నుండి అధిక వడ్డీలతో అప్పులు చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరి కొంత కాలం కొనసాగితే ఆకలి చావుల ప్రమాదం పొంచి వుందని, అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు పెరిగే స్థితి వుందని, పోషకాహార లోపంతో మరణాలు వుంటాయని, వీటి సంఖ్య కరోనా మరణాలకు మించే ప్రమాదముందని నిపుణులు పేర్కొంటున్నారు. కోవిడ్ కల్లోలం ప్రకృతి ప్రసాదితం. దానికి చికిత్స అవసరం. అలాగే పేదరికం దోపిడీ వ్యవస్థ ప్రసాదితం. దానికి తగ్గ శస్త్ర చికిత్స కూడా నేడు తక్షణావసరం. లేకపోతే కోటానుకోట్లమంది ప్రజలు మూకుమ్మడి ఆకలి చావులు, ఆత్మహత్యల దిశగా నెట్టివేయబడతారు. పేదరికం, అంతరాల అగాధాలపై చర్చ గత దశాబ్దకాలంగా ప్రపంచవ్యాపితంగా మొదలైంది. సంక్షిప్తంగా ఆ నేపథ్యాన్ని పరిశీలించుకుందాం. 1990 దశకంలో సోషలిస్టు దేశాలు పతనం అయ్యాయి. మరోపక్క పెట్టుబడి ప్రపంచీకరణ ఊపు అందుకుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ శాశ్వతం అనీ, అది సాధించే అభివృద్ధి ఫలితాలు తిరిగి ప్రజలపై వర్షిస్తాయనీ, వారి పేదరికమూ, వారి మధ్య అంతరాలూ తొలగుతాయనీ దాని సిద్ధాంతకర్తలు ఊదరగొట్టారు. మార్క్స్ భావజాలానికి కాలం చెల్లిందని ప్రగల్భాలు పలికారు. 2008లో అమెరికాతో సహా పెట్టుబడిదారీ దేశాలు ఆర్థిక మాంద్యంతో సంక్షోభంలో పడ్డాయి. వేతన స్తంభనలూ, సంక్షేమాల కోతల వంటి చిట్కాలు వారిని గట్టెక్కించలేకపోయాయి. మార్క్స్ భావాలకు కాలం చెల్లిందన్నవాళ్లే ఈ సంక్షోభాన్ని అర్థం చేసుకోడానికి మార్క్స్ 'కాపిటల్' గ్రంథాన్ని చదవాలని ప్రకటించారు. సంపద కొద్దిమంది చేతుల్లోనూ, పేదరికం అత్యధిక సంఖ్యాకుల వద్దనూ పేరుకుపోవడాన్ని గుర్తించడం మొదలైంది. ఈ దశలో పికెట్టీ రాసిన '21వ శతాబ్దపు పెట్టుబడి' పుస్తకం వెలువడింది. పెట్టుబడి సృష్టించిన అంతరాల అగాధాన్ని అది బట్టబయలు చేసింది. మరోపక్క ఆక్స్‌ఫాం సంస్థ ప్రపంచంలో 1 శాతం మంది దగ్గర 70 శాతం సంపద పోగుపడ్డ తీరునీ, కోటానుకోట్ల మందిని పేదరికంతో ముంచిన స్థితినీ తన నివేదికలలో వెల్లడించింది. దీంతో పలుదేశాలలో ఈ అంతరాల అగాధాన్ని, పేదరికాన్ని తొలగించే మార్గాలుగా నగదు బదిలీలు, కనీస మౌలిక ఆదాయాన్ని అందించే ప్రయోగాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో సంపద కేంద్రీకరణ పర్యవసానాలను పరిశీలించుకోవాలి. ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం మనదేశంలో 10 శాతం దగ్గర 77 శాతం దేశ సంపద పోగై వుంది. కరోనా ప్రారంభానికి ముందే ఇక్కడ అంతరాల అగాధాలపైన, పేరుకుపోతున్న పేదరికాన్ని తగ్గించడానికి నగదు బదిలీలు, మౌలిక ఆదాయ కల్పన వంటి అంశాలపైన చర్చ మొదలైంది. పన్నుల ద్వారా వచ్చే సొమ్మును పంపిణీ చేస్తూ అంతరాలను రూపుమాపటం అనేది ఒక ఉపాయంగా చర్చకు వచ్చింది. 2017 బడ్జెట్‌కి ముందు ప్రవేశపెట్టే ఆర్థిక సర్వే నివేదికలో పేదరికంలో ఉన్న కుటుంబాలకు నగదు బదిలీ చేయటం ద్వారా మౌలిక ఆదాయాన్ని కల్పించటంపై ఒక అధ్యాయాన్ని కేటాయించి చర్చించారు. కానీ 'పన్నుల సొమ్ము'తో మౌలిక ఆదాయ కల్పన సాధ్యం కాదన్నది అంతిమంగా తేలిపోయింది. అందుకే బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేకుండాపోయింది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కొన్ని లక్షల కోట్ల రూపాయలను పేదల మౌలిక ఆదాయ కల్పనకు ఖర్చు చేసే స్థితి లేదు. ఎందుకంటే కార్పొరేట్ పన్నుకు వరుసగా రాయితీలు ఇచ్చి దాదాపు 3 లక్షల కోట్ల ఆదాయాన్ని కోల్పోయారు. తగ్గిన ఆదాయాన్ని పూడ్చుకోడానికి అప్పుల మీద, ప్రభుత్వ రంగ ఆస్తుల అమ్మకం మీద, కొన్ని ఎంపిక చేసిన సంక్షేమ పథకాల కుదింపు మీద ఆధారపడాల్సిన స్థితికి వచ్చారు. పైగా బడ్జెట్‌కు రాజకీయ లక్ష్యాలు కూడా వచ్చి చేరాయి. కొన్ని బృందాలకు నగదు బదిలీ ద్వారా 'ఓటు బ్యాంకు'లను ఏర్పరచుకోవడం, ఎన్నికల నిధులు సమకూర్చుకోడానికి కార్పొరేట్ శక్తులకు రాయితీలు ప్రకటించడం వంటి లక్ష్యాలవి. బడ్జెట్లు వీటికే పరిమితం అవుతున్నాయి. అంతకుమించి దీర్ఘకాలికమైన మౌలిక ఆదాయ పథకాన్ని నెత్తికెత్తుకునే స్థితి దానికి ఎంతమాత్రమూ లేదు. ఇక పారిశ్రామిక లాభాల పంపిణీని పరిశీలిద్దాం. పారిశ్రామికరంగంలో కార్మికులకు బోనస్ అన్న అంశం మీద దాదాపు యాభై ఏళ్ళ చర్చ నడిచింది. బోనస్ అనేది పరిశ్రమల యజమానులు ఐచ్ఛికంగా, బహుమతిగా ఇచ్చేది అన్న వాదన చివరికి వీగిపోయింది. యజమానుల లాభంలో కార్మికుల అదనపు శ్రమ ఇమిడి ఉన్నందున లాభంలో వాటాగా బోనస్ చెల్లించాలన్న వాదన ఆధారంగా 1965 బోనస్ చట్టం వచ్చింది. కార్మికుల అదనపు శ్రమే యజమాని లాభం అన్న మార్క్స్ విశ్లేషణను ఇది సమర్థించినట్లయింది. చట్టంలో నిర్దేశించిన ప్రకారం లాభంలో ఒక వాటాను వేరు చేసి విధిగా చెల్లించే పద్ధతి స్థిరపడింది. దీనికి తోడు 2013లో కంపెనీల చట్టాన్ని సవరించారు. కార్పొరేట్ లాభాలలో 2 శాతాన్ని సమాజం కోసం ఖర్చు చెయ్యాలన్నది చట్టబద్ధం అయింది. వస్తువు తయారీలో యజమాని పొందే అదనపు శ్రమ లాభానికి మూలం అయినప్పటికీ ఆ వస్తువును సమాజం కొనుగోలు చేసినప్పుడే అది లాభంగా స్థిర రూపం పొందుతుంది అన్నది మార్క్స్ చేసిన విశ్లేషణే. లాభాలను సమాజానికి కూడా పంపిణీ చేయాలన్నదే ఈ సవరణ సారాంశం. ఇవి అనేక లోటుపాట్లు వున్న అరకొర చర్యలే. కాని లాభాలకు శ్రమదోపిడీ మూలం అనీ వాటిని కార్మికులకు, సమాజానికి హక్కుగా పంపిణీ చెయ్యాలన్న సూత్రాన్ని ఇవి ఆవిష్కరించాయి. భవిష్యత్తులో సంపద పంపిణీకి ఇది దారులు వేస్తుంది. అదనపు శ్రమ లాభాలకు మూలమైనట్లే, 'పోగుపడ్డ అదనపు శ్రమే' సంపద అన్నది మార్క్స్ విశ్లేషణ. లాభాలలో వాటాను బోనస్‌గా కార్మికులకు అందివ్వటం, మరో వాటాను సమాజానికి ఖర్చుచెయ్యడం చట్టబద్ధమైనట్లే ఇప్పుడు పోగుపడ్డ సంపద పంపిణీని కూడా చట్టబద్ధం చెయ్యాలి. కరోనా కల్లోలం సృష్టించిన, నిరుద్యోగాన్ని, అర్ధాకలిని, అప్పుల వలయాన్ని అధిగమించడానికి పన్నుల సొమ్ముల పంపిణీ, అరకొరగా లాభాల వాటాలు సరిపోవు. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి, దీర్ఘకాలికంగా ప్రజలకు జీవించే హక్కును కల్పించడానికి మిగిలిన ఏకైక పరిష్కారం 'పోగుపడ్డ సంపదను' పంపిణీ చెయ్యడమే. సంపద పంపిణీ ద్వారా పేదలకు నగదు బదిలీ చేసే మౌలిక ఆదాయ కల్పనతో పాటు మొత్తం సమాజానికి బతుకు భరోసానిచ్చే ఉన్నత ప్రమాణాల ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలు, ఉపాధి నైపుణ్యాలు అందించే ఏర్పాటు జరగాలి. ఈ చర్యలు పేదరికంలో ఉన్న కోట్లాది ప్రజలలో, మౌలిక సదుపాయాలు అందని ప్రజలందరిలో కొత్త ఆకాంక్షను రేకెత్తిస్తాయి. 10 శాతం మంది దగ్గర పోగుపడ్డ సంపదపై 70 శాతం ప్రజలు జరిపే ఉద్యమంగా అది విస్తరిస్తుంది. ఇప్పుడు సంపద పంపిణీకి ద్వారాలు తెరిస్తే అది భవిష్యత్తులో సంపద సమాజపరం కావాలన్న సమసమాజ ఆకాంక్షకు దారి తీస్తుంది. సంపద పంపిణీ ద్వారా జీవించే హక్కును సాధించడం అన్నది తక్షణ ప్రజా ఉద్యమ నినాదం కావాలి.

# బలౌతున్న బాల్యం

కరోనా వైరస్ ప్రపంచాన్ని గడ గడ లాడిస్తుంది. ఈ మహమ్మారి ప్రత్యక్షంగా పిల్లలపై అంతగా ప్రభావం చూపనప్పటికీ,పరోక్షంగా వారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. 2019 డిసెంబర్ చివర్లో చైనాలో కరోనా తొలి కేసు వెలుగు చూసిన దగ్గరనుంచి ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో పాఠశాలలు మూసివేసే ఉన్నాయి. ధనిక,ఎగువ మధ్యతరగతి కుటుంబాలకి చెందిన పిల్లలకి ఆన్ లైన్ తరగతులతో కొంతవరకు విద్యాబోధన జరుగుతుంది. దిగువ మరియు పేద విద్యార్థులు కరోనాతో బోధనా సౌకర్యాలు సక్రమంగా లభించడం లేదు. ఫలితంగా వీరిలో చాలామంది చదువుకు దూరమై,వివిధ రకాల పనులకు వెళుతున్నారు. ఆడపిల్లలకి బాల్యంలోనే వివాహాలు జరుగుతున్నాయి. పిల్లల్లో కూడా మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం జూన్ 12 న ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటాం. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటి. 21వ శతాబ్దంలోనూ ఈ సమస్య ఇంకా అంతం కావడం లేదు. ఎందరో బాలల భవిష్యత్‌ను చిదిమేస్తున్న కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు అంతర్జాతీయ సమాజం కృషి చేస్తూనే ఉంది. అయినప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించడం లేదు. కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 ఏళ్లలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారు. కొన్నిదేశాల్లో 17 ఏళ్లలోపు బాలల్ని కూడా కార్మికులుగానే భావిస్తారు. గత ఏడాది వరకు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 21 కోట్ల మంది బాల కార్మికులుగా కొనసాగుతున్నారని ఐక్యరాజ్య సమితి అంచనా. ఇప్పుడు ఈ సంఖ్య మరింత పెరిగింది. పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లే. పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ, మైనింగ్, నిర్మాణ రంగం, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారు. మరికొంతమంది భిక్షాటన చేస్తున్నారు. పిల్లల తల్లిదండ్రుల పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతల కారణంగానే బాలకార్మికులు పెరిగిపోతున్నారు. కనీస అవసరాలకు సరిపడా ఆదాయం దొరకని అనేక కుటుంబాలు తమ పిల్లల్ని పనుల్లో చేర్పిస్తున్నాయి. ప్రపంచంలో పావుశాతం జనాభా కఠిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాల్లో పేదరికం కారణంగా పిల్లలు కార్మికులుగా మారాల్సి వస్తోంది. కొన్ని దేశాల్లో పిల్లలు విద్యనభ్యసించేందుకు అనువైన వసతులు లేకపోవడం కూడా ఒక కారణం. ప్రభుత్వాలు ఉచిత విద్య అందించకపోవడం, ప్రైవేటు విద్య ఖరీదు కావడంతో బాలలు చదువుకు దూరమై కార్మికులుగా పని చేస్తున్నారు. వెట్టిచాకిరి, సామాజిక అంశాలు సైతం ఇందుకు కారణమవుతున్నాయి. ఇక కొందరు పిల్లలు వంశపారంపర్యంగా వస్తున్న పనుల్లోనే కొనసాగుతున్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం కఠినమైన చట్టాలు రూపొందించింది. 1986 జువనైల్ జస్టిస్ చట్టం (జేజే యాక్ట్) ప్రకారం బాలకార్మికులతో పనిచేయించే వారిని తక్షణం అరెస్ట్ చేయవచ్చు. నేరం రుజువైతే ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉంది. అన్ని పోలీస్‌స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేసేందుకు బాలల హక్కుల పరిరక్షణ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. ఎవరైనా పిల్లలతో పనిచేయిస్తున్నట్టు కనిపిస్తే నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఇప్పుడు కరోనాతో తల్లి తండ్రులని కోల్పోయిన పిల్లలకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పది లక్షల వరకు సహాయం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. కరోనాతోనే గాకుండా ఇతర కారణాల వల్ల ఎవరైనా పిల్లలు తమ తల్లిదండ్రులని కోల్పోతే అటువంటి వారికి కూడా ఏదో ఒక రూపంలో సహాయం చేయాలి. పిల్లలకి కూడా కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలి. దత్తత విషయంలో కూడా సుప్రీంకోర్టు ఉత్తర్వులని పాటించేలా చూడాలి. తద్వారా భావి తరాలను కాపాడిన వారమౌతాము.



**యమ్.రామ్ ప్రదీప్**
**తిరువూరు,9492712836**

## బాలలు బడిలో ఉండేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలిలి

**నేడు బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా**

బాలలను బడిలో చేర్పించకుంటే దేశం అంధకారానికి గురయ్యే ప్రమాదం ఉందనినిపుణులు తెలియజేస్తున్నారని ఎవరైనా బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ కేంద్రానికి సమాచారం అందించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. బాలలలో ముఖ్యంగా అణచివేతలకు గురౌతున్నవారికి సామాజిక భద్రతలు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాయి. అందుకు పూర్తిస్థాయిలో సహకారం అందించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. బాల కార్మికుల దుస్థితిని వెలుగులోకి తెచ్చి , పిల్లలను బడి లో చేర్పించె ప్రయత్నమే జూన్ 12 న పాటించే ఈ అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ప్రపంచంలోనే 14 ఏళ్ళలోపు వయసు వున్న బాలకార్మికులు అత్యధిక సంఖ్యలో మన దేశంలో వుంటున్నప్పటికీ ఈ బాల కార్మిక సమస్య భారత దేశానికే పరిమితంకాదు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో బాలలచే బలవంతంగా పనులు చేయిస్తున్నారు. 14 ఏళ్ళలోపు బాలలచే రోజుకు ఎక్కువ గంటలపాటు పనిచేయిస్తున్నారు. వారు పోషకాహారం లేక అనారోగ్యానికి గురిఅగుచున్నట్టు కొన్ని సర్వేల ద్వారా తెలుస్తుంది. బాల కార్మికులుగా వున్నారంటే బాలలకు వారి ప్రాథమిక హక్కు అయిన విద్యా హక్కును దూరం చేయ్యడమే. విద్య లేదంటే ఇది నైపుణ్యంలేని స్థాయిలో దారిద్ర్యానికి దారితీస్తుంది. గత కొన్నేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం దోపిడీకి గురౌతున్న బాలలఅవసరాలను,హక్కులను పరిష్కరించేందుకు తన వంతు కృషిని ముమ్మరం చేసింది. అయినా కొన్ని ప్రాంతాల లో సమస్య తీవ్రత అలాగే వుంది. బలమైన చర్యలను తీసుకోవాలంటే ప్రజల సహకారం పూర్తి స్థాయి లో అవసరంమని నిపుణులు తెలియజేస్తున్నారు. సంక్షోభంలో వున్న కుటుంబాలకు, బాలలకు దోహద పడేందుకు బాలలందరికీ విద్యావకాశాలను పెంపొందించాలి. అందుకే దేశం లోని స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరు ఈ సమస్యపై పోరాడేందుకు ముందుకు రావాలనేదే నేటి బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దిన్సోత్సవ ముఖ్య ఉద్యేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. వివిధ ప్రాంతాలలో పనిలో ఉన్న చిన్నారుల వివరాలను సంబంధింత అధికారులకు సమాచారం అందిస్తే వారికి మంచి భవిష్యత్తును అందించిన వారం అవుతాం. అందరూ సహకరిస్తే బాల కార్మికులు అనే వారు ఉండరు. బాలలు పనిచేస్తే ప్రతి ఒక్కరూ వెంటనే స్పందిస్తే ఎవరూ కూడా చిన్నారులను పనిలో పెట్టుకునేందుకు వీలు ఉండదు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు అందరూ సామాజికంగా తమ వంతు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. తమ పిల్లలు కాకపోయినప్పటికీ పనిలో ఉన్న బాలలకు మంచి భవిష్యత్‌ను అందించేందుకు ప్రతి పౌరుడు స్పందించాలి. వివిధ ప్రాంతాలలో పనిలో ఉన్న చిన్నారుల వివరాలు ప్రభుత్వ ఉచిత కాల్ కుఫోన్ చేయ్యాలి 1098 .. ఒక్క ఫోన్‌తో ఎంతో మంది బాలలకు బంగారు భవిష్యత్తు ఇవ్వవచ్చని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పించి మంచి భవిష్యత్తును అందించేందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు .

**పి. మహమ్మద్ రఫి**
**సామాజిక కార్యకర్త డోన్**

# 'వాత' వైద్యం వదిలేశారేం!

ఈప్రాణాంతక కరోనా ప్రళయ కాలంలో ప్రస్తుతం వైద్య విధానాల్లో ఏది ఉత్తమం, ఏది సర్వోత్తమం, ఏది మనది, ఏది పరాయిది అన్న వాదోపవాదాలూ, సమర భేరులూ విజృంభించాయి గనుక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నేనూ నా వంతు జ్ఞానగర్జన చేస్తాను. నా చిన్నప్పుడు ఎవరికి ఏ అనారోగ్యం వచ్చినా మా ఊళ్ళో ఓ తాతగారు – 'భూత వైద్యం దెబ్బకి దెయ్యమూ, వాత వైద్యం దెబ్బకి రోగమూ 'అబ్బా' అనాల్సిందే!' అనేవారు. ఆయన వాత వైద్య విద్వాన్! కర్రు కాల్చి పిర్రల మీద వాత పెట్టారంటే మూలశంక 'మొర్రో'మంటూ దౌడు తీసేదనేవారు. ఆయన వాతల మీద మా ఊళ్ళోనే కాదు, చుట్టుపక్కల గ్రామాల్లోని వారికీ గురి ఉండేదట. వంశానుగతంగా వాత వైద్యంలో ప్రావీణ్యం గడించినట్టు చెప్పేవారు. మరెందుకో ఆయన సంతానం ఇంగ్లీష్ వైద్యంలో పెద్ద డిగ్రీలు సాధించి, పాశ్చాత్య దేశాలు పట్టిపోయారే తప్ప ఆ వంశానుగత దివ్య విద్యను అంది పుచ్చుకుని ఈ గడ్డ సేవలో తరించలేదు. ఆ తాతగారు ఆ విద్యను తన వారసులకు గానీ, ఇతరులకు గానీ బోధించకుండానే– విషజ్వరం సోకి, రాయవెల్లూరు ఆస్పత్రికి తీసుకు వెళుతుండగా దారిలోనే తుది ఊపిరి విడిచారు. ఇంతకీ నా జ్ఞాన గర్జన ఏమిటంటే– మహత్తరమైన వాత వైద్యంలో కూడా కరోనాకి చికిత్స నిశ్చయంగా ఉండే ఉంటుంది. మా ఊరి తాతగారు ఆ వాత వైద్య విద్యను ఇంకొకరికి నేర్పకుండానే మృత్యువాత పడినా, అలాంటి పురాతన ప్రాణ రక్షక విద్యా పారంగతులు ఏ బ్రహ్మపురిలోనో, ఏ శివనగరిలోనో ఇప్పటికీ ఉండే ఉంటారు. అలాంటి వారిని గుర్తించేందుకు ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన అన్వేషణ చేపట్టాలి. ఈ కృషిలో సీబీసీఐడీ, సీబీఐ, రా, ఎన్‌ఐఏ వంటి సంస్థల సేవలనూ వాడుకోవచ్చు. వారిని గుర్తించాకా వారికి మేలురకం ఉక్కు కర్రులు పుష్కలంగా, ఉచితంగా సరఫరా చెయ్యాలి. వాటిని కాల్చేందుకు అవసరమైన కట్టెల ఖర్చును ప్రభుత్వమే భరించాలి. కొవిడ్ నిబంధనలు అంగుళం బెసక్కుండా అమలు చేస్తూ వాత వైద్యాన్ని అశేష కరోనా వ్యాధి పీడితులకు అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తేవాలి. అందుకోసం ప్రత్యేకాధికారులను నియమించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే వాత వైద్య యజ్ఞ నిర్వహణకు పూనకం లెవెల్లో పూనుకోవాలి. ప్రజలు వాత వైద్యాన్ని నమ్ముతారా, కోరుతారా అన్న కుశంకలకు ఆస్కారమే లేదు. వరదలో కొట్టుకుపోయేవారికి నురుగు బుడగలు కూడా ఓడల్లా కనిపిస్తాయి. అలాంటప్పుడు ఈ ప్రాణాపాయ వేళ మహత్తర వాత వైద్యాన్ని వారు నమ్మకపోవడం అన్న ప్రసక్తే లేదు. వారికి ఈ వైద్యం గురించి కర్రంత కాదు, సూది మొనంత కూడా తెలియదు కదా అంటారా? దాందేముంది– సా'మాజిక్' మాధ్యమాల ద్వారా తెల్లారేసరికల్లా వాత వైద్య అభిమాన సేనల్ని సందుసందునా తయారు చేసి, కవాతు చేయించొచ్చు. కరోనా వైరస్ కర్ణభేరి బద్దలయ్యేలా 'వాత వైద్యానికీ జై!' అంటూ నినాదాలు చేయించొచ్చు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని కాంగ్రెస్ నేతల డిమాండ్



బాలపూర్,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అందుకుంటుందని కాంగ్రెస్ పార్టీ డి సి సి అధ్యక్షులు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో పెట్రోల్ బంకు దగ్గర మీర్ పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి పెరుగుతున్న ధరల పై శుక్రవారం నాడు నిరసన తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ......ఏ ఐ సి సి అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆదేశానుసారంగా పిసిసి అధ్యక్షులు ఉత్తమకుమార్ రెడ్డి పిలుపు మేరకు పెట్రోల్, డీజల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచినందుకు గాను, ధరలను తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నేతలందరూ నిరసనతో డిమాండ్ చేశారు. ఆకాశములో ధరలు అందుకుంటున్నాయని, పేదల రక్తం దౌర్జన్యంగా పిండి దోచుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపైన కనికరం లేకుండా కరోన మహమ్మారి విలయ తాండవం చేస్తున్న ప్రస్తుత తరుణంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారన్నారు, గడిచిన గత ఏడూ సంవత్సరాలనుండి రోజు రోజుకి పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసరాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి అన్నారు, ఒక పక్క కరోన మహమ్మరితో ఇబ్బంది పడుతున్న ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించకుంటే కాంగ్రెస్ పార్టీ సమక్షంలో భారీ ఎత్తున అయిందోళనలు చేపడతామని ముక్త కంఠంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్ పి టి సి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, పి సి సి సెక్రెటరీ వంగేటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, రాష్ట్ర యువ నాయకులు చిలుక ఉపెందర్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీల్ బొక్క భూపాల్ రెడ్డి, బాగారి బాబు, ఆర్ కె పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ చల్లా బాల్రెడ్డి, శ్రీశైలం, కటెస్టెడ్ కార్పొరేటర్లు అంజన్ కుమార్, కుమార్, విక్రం, చిక్కుళ్ల శివ ప్రసాద్, మల్రెడ్డి మహేశ్వర్ రెడ్డి,సమ్మద్, పంతంగి రాము గౌడ్, హైటెక్ రాము (గట్ల రవింద్ర) మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నానావాల జ్ఞానేశ్వర్ యాదవ్, మహేశ్వరం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఇమ్మడి విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తాన్నోజు వినోద్ చారి, రంజిత్, రవిందర్ రెడ్డి, స్వామి నాయక్, బాలక్రిష్ణ గౌడ్, రాజేందర్, శంకర్ భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు,రెవెన్యూ అధికారులు

మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:మధిర రూరల్అనవసరంగా బయటకు వచ్చే వాహనాలను సీజ్ చేస్తున్న పోలీసులుకరోనా కట్టడి లో భాగంగా మండల పరిధిలోని ఆత్కూర్ చెక్పోస్ట్ వద్ద టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ తాసిల్దార్ సైదులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. లాక్ డౌన్ నిబంధనలను ఉల్లం గించి అనవసరంగా బయటకు వచ్చే వాహనాలను సీజ్ చేస్తున్నారు. వచ్చిపోయే వెహికల్స్ తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ప్రజలు సహకరించాలని అనవసరంగా బయటకు రావద్దని కరోనా నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమైనది అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి వెంట ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఈవో ఆర్ డి రాజారావు తదితరులు ఉన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణ స్థలం పరిశీలించిన శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి



గుమ్మడిదల,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం కోసం గ్రామ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం దేవాలయ నిర్మాణ స్థలం పరిశీలన చేశారు.ఆయనతో పాటు జడ్పీటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి,దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయం శిథిలావస్థకు రావడంతో సుమారు ఆరు గుంటల స్థలంలో అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం చేయుటకై స్థలం పరిశీలించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొగలయ్య,వార్డుసభ్యులు ఆకుల ఆంజనేయులు,ఆకుల సత్యనారాయణ, దేవాలయం కమిటీ ఉపాధ్యక్షులు వార్డు సభ్యుడు కలకంటి రవీందర్రెడ్డి,పుట్ట నర్సింగరావు,అర్చకులు శంకర్ శర్మ,కిరణ్ కుమార్ శర్మ ,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి,రైతు సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి,గ్రామస్తులు లక్ష్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,బాల్ రాజు,మహిపాల్ రెడ్డి, మ్యాకాల యాదగిరి, ఆకుల నర్సింలు,చంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి డ్రైనేజ్ పైపులైన్లకు శంకుస్థాపన



మేడిపల్లి, జూన్11 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల 1వ డివిజన్ శివ దుర్గ నగర్లో 2.80లక్షల వ్యయంతో మంచినీటి పైపులైను మరియు ద్వారకా నగర్ కాలనీలో 25.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పైప్లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటి మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, బోడుప్పల్ నగర టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, అయ్యా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్ లో వీధి దీపాలు



బాలపూర్, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్థానిక కార్పొరేటర్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 23 ఎల్ఈడీ న్యూ బల్బులు, స్టేట్ లాంప్స్, ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భర్త మాట్లాడుతూ... కాలనీవాసులందరికీ ఇక్కడ ఏలాంటి ఇబ్బందులు ఉన్న ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీవాసులు కార్పొరేటర్ భర్త మద్ది రాజశేఖర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరోనా మహమ్మారితో తల్లిదండ్రులు మరణించిన అనాధల చిన్నారులకు ప్రభుత్వ అండ:మంత్రి




బాలపూర్,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లాలో కరోనా భారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 9 కుటుంబాల అనాథ పిల్లలకు ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనాథ పిల్లల సంక్షేమం గురుంచి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఈ అనాథ పిల్లలకు ప్రధానంగా విద్య, వైద్య సదుపాయాలతో పాటు పునరావాసం కల్పించటానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా లో ఇటీవలి కాలంలో కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయినటువంటి 9 కుటుంబాలను గర్తించి వారి ఇంటికి వెళ్లి రెండు నెలలకు సరిపడ నిత్యావసరసరుకులను అందజేస్తూ, ఆ చిన్నారులకు ధైర్యం తో పాటు నమ్మకం, వారికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు సెల్ ఫోన్ ను కూడా అనాద బాలబాలికలకు అందిచటం జరుగుతుందని,ఈ ఫోన్ లో బాలలకు సంరక్షణకొరకు పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్ లైన్ల ఫోన్ నెంబర్లు, ఇతర ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్లను ఫీడ్ చేసి ఇవ్వటం జరుగుతుందన్నారు.వారికి ఎలాంటి సమస్య వచ్చిన అధికారులను సంప్రదించాలన్నారు.ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా ఇలాంటి వారికి ఎల్లవేళలా అండగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ బాలలకు తమ సంబదీకులు, ఇతరుల నుండి ఎలాంటి ఇబ్బందులకు గురైనా అందులోని ఫోన్ నెంబర్లకు కాల్ చేసి తమరికి తెలియజేస్తే వారిని ఇబ్బంది పెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. వారికి విద్యా, వైద్య ఇతర సహాయం కోసం తాము అన్నిరకాలుగా శిశు సంక్షేమ శాఖ అధికారులు వీరికి నిత్యం అందుబాటులో ఉంటారని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా బాలాపూర్ నివాసులైన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తో పాటు కుటుంబంలో పెదనాన్న, నానమ్మ, కరోనా బారిన పడి మృతి చెందటం తో, శ్రీనివాస్ రెడ్డి పిల్లలకు జయశ్రీ(13) యశ్వేందర్ రెడ్డి (11) పలు రకాల వస్తువులను మంత్రి అందజేశారు. వీరికి డిగ్రీ వరకు ఉచిత విద్య తో పాటు,నెలకు 3 వేల రూపాయలు ఖర్చుల కోసం అందిస్తామని మంత్రి తెలిపారు. ఇల్లు కూడా మంజూరు చేస్తాం అన్నారు.జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మోతి, జిల్లాలో అన్ని వేలల అందుబాటులో ఉండి, సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహ్మా రెడ్డి,డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, బి.ఆర్. బి కోర్డినేటర్ హర్ష వర్ధిన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ప్రవీణ్ కుమార్, కార్పొరేషన్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరల భగభగ.. నిరసనలకు దిగిన కాంగ్రెస్ శ్రేణులు



మల్లాపూర్, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో లీటర్ పెట్రోల్ ధర రూ. 60 ఉంటే ఆరేళ్ల పాలనలోనే భాజపా రూ.100 చేసి ప్రజలను ఇబ్బంది పెడుతోందని మల్లాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కేంద్ర , రాష్ట్ర ల కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశానుసారం శుక్రవారం మల్లాపూర్ మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుంద్రా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్? వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్ని డిమాండ్ చేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రజలను ఆదుకోవాల్సింది పోయి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు. కేవలం పెట్రోలు, డీజిల్ ధరలే కాకుండా నిత్యావసర సరుకుల ధరల తగ్గింపుపై కూడా పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, ఎంపిటిసి మర్రిపెల్లి సత్తమ్మ - మల్లయ్య, సొసైటీ డైరెక్టర్ పుంద్రా లక్ష్మారెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, తిరుపతి రెడ్డి, హన్మాండ్లు, హైమద్, మామిడి శేఖర్ రెడ్డి, చింతకుంట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని రసాయనిక వ్యర్ధ కాలుష్య వరద పట్టించుకోని అధికారులు



గుమ్మడిదల,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మండలం దోమడుగు గ్రామ పరిధిలోని నల్ల కుంట చెరువులో రసాయనిక వ్యర్థ జలాలు వదులుతున్న బొంతపల్లి పారిశ్రామికవాడలోని హెటేరో పరిశ్రమ నుండి గత మూడు రోజులుగా రసాయనిక వ్యర్థ జలాలను ఇష్టానుసారంగా వదులుతున్నరు,పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోని పరిశ్రమ యాజమాన్యం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, గురువారం రోజు మళ్ళీ ఫిర్యాదు చేయగా ఏటకెలకు రాత్రి పదిన్నర గంటల సమయంలో కాలుష్య నియంత్రణ మండలి ఫీల్డ్ ఆఫీసర్ నరసింహ వచ్చి తనిఖీ చేసి చెరువులోని వ్యర్థ జల నమూనాలు సేకరించరు.అనంతరం ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్, గ్రామస్తులు మాట్లాడుతూ ఈ పరిశ్రమ వల్ల గత కొంత కాలంగా రైతులు పంటలు,పశు సంపద నష్టపోతున్నారని కలుషితమైన నీటిని చెరువులోకి వదిలి భూగర్భ జలాలు కలుషితం చేస్తున్నారని, పలుమార్లు హెచ్చరించినా అధికారులకు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు పరిశ్రమ యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా కలుషితమైన నీటిని ఉంచడం వల్ల పంట నష్టం, చేపలు, పశువులు మరణిస్తున్నాయని.ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నపాటి వర్షానికే వరదలా ఈ పరిశ్రమ నుంచి వచ్చే రసాయనిక వ్యర్థ నీటి ప్రవాహాన్ని అధికారికి చూపుతూ ఇలాంటి పరిస్థితి ఉందని వారు తెలిపారు.దీనిపై ఇప్పటికైనా కంపెనీ యజమాన్యం స్పందించాలని అధికారులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంగయ్య, కిషన్, గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లి లో కోవిడ్ టెస్టుల సెంటర్ ను ప్రారంభించిన మేయర్



బాలపూర్, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడి పల్లి గ్రామంలో కరోనా పరీక్ష కేంద్రాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కరోనా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, కరోనా లక్షణాలు కనిపించిన వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ పాజిటివ్ వస్తే అధైర్యపడకుండా ఉండాలని, ధైర్యంతో వైద్యం తీసుకోవాలని ఆమె అన్నారు. మరికొద్ది రోజుల్లో అందరికి టీకాలు వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్న విషయం అందరికి తెలిసిందేని చెప్పారు. ప్రతి కాలనీ కాలనీ వాసులు అందరూ అధైర్యపడకుండా టీకాలు వేసుకొని కరోనా భారిన పడకుండా ఉండలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు సుక్క శివ కుమార్, యాతం పవన్ కుమార్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, వైద్యాధికారులు డా. శ్రీనివాస్, నర్సింగ రావు, మారి సంస్థ కో ఆర్డినేటర్ సాంబ శివ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలుగా మిగిలిన చిన్నారులకు మారి సంస్థ చేయూత



బాలపూర్, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ గ్రామానికి చెందిన అర్రూర్ శ్రీనివాస్ రెడ్డి ఆయన సోదరుడు నరసింహారెడ్డి, తల్లి లక్ష్మమ్మ ఒక్కటే నెలలో ఈ ముగ్గురు కరోనా కాటుకు బలైన్నారు. దాంతో శ్రీనివాస్ రెడ్డి కుమార్తె జయశ్రీ(13), కుమారుడు యశ్వేందర్ రెడ్డి(11) ఆ కుటుంబంలో అనాథలుగా మిగిలిన చిన్నారులను వారి పరిస్థితికి చలించిన మారి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం నాడు చేయూత నందించారు. మారి స్వచ్ఛంద సంస్థ తరుపున డ్రై రేషన్ ను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తో పాటు కలిసి స్థానిక కార్పొరేటర్ వంగేటీ ప్రభాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జయరామ్ చేతుల మీదగా అందజేశారు. అదేవిధంగా మారి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సిల్వేర్ సాంబశివ తన సొంత డబ్బులతో ఆ కుటుంబానికి 100 కేజీల బియ్యం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ 17వ డివిజన్ కార్పొరేటర్, మారి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల మధ్య రోడ్డును మరమ్మత్తు చేయండి

బాలపూర్, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: గుర్రం గూడా నుండి అల్మాస్గూడ గ్రామానికి వెళ్లే రహదారి రోడ్డు అధ్వానంగా తయారై ఉందిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి రోడ్డు మరమ్మతు గురించి వినతి సమర్పించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరోవ డివిజన్ కార్పొరేటర్ దడిగా శంకర్ మాట్లాడుతూ....... గుర్రం గూడా నుండి అల్మాస్గూడ గ్రామానికి వెళ్లే రహదారి గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల గుంతలుపడి రోడ్డు మొత్తం దెబ్బతిన్నదని, దానికి తోడు వాహనాల రాకపోకల రద్దీ పెరగడం వల్ల పూర్తిగా రోడ్డు ధ్వంసమైందని, రెండు గ్రామాల మధ్య రోడ్డు ను పునరుద్ధంచిగలరని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి వినతి ఇచ్చిన స్థానిక కార్పొరేటర్ తో కలిసి బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహ రెడ్డి పాల్గొన్నారు.



# ఉచిత ఆక్సిజన్ సిలిండర్ల పంపిణీ కేంద్రం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




వికారాబాద్ జూన్ 11 ప్రజాపాలన బ్యూరో : కోవిడ్ సమయంలో ఆసుపత్రిలో ఆక్సిజన్ పడకల కొరత ఏర్పడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఎస్డిఐఎఫ్ (సోషల్ డాటా ఇనిషియేటీవ్ ఫోరం) అనే ఎన్జీవో సంస్థ ద్వారా ఉచిత సరఫరా చేస్తున్న ఆక్సిజన్ సిలిండర్ల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎస్ డిఐఎఫ్ సంస్థ వారు ఆక్సిజన్ సిలిండర్ ప్రజలందరికీ ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ యొక్క సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఇబ్బంది ఉన్న ప్రజలకు ఇంటి వద్దకే సరఫరా చేస్తారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన లాక్ డౌన్, ఫీవర్ సర్వే సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని ఇబ్బంది ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు. రానున్న రోజుల్లో కరోనా మూడో వేవ్ రావొచ్చు, అని అధికారులు హెచ్చరిస్తున్నారు. కావున ప్రజలందరూ తప్పనిసరిగా భౌతిక దూరం, మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఏఎంసీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు సురేష్, అనంత్ రెడ్డి, గోపాల్, కృష్ణా రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, పట్టణ కోశాధికారి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ధర్నా

మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ... కరోనో మహమ్మారితో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా కూడా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు రోజు రోజుకు అడ్డగోలుగా పెరుగుతున్నాయని మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గారు ఆక్షేపించారుదేశంలోని చాలా ప్రాంతాల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.100 మార్కును దాటిందని, ఈ పెరుగుదల వల్ల అన్ని గృహావసరాలు మరియు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై ప్రభావం చూపుతుందని ఆయన వివరించారుగత 13 నెలల్లో, పెట్రోల్ పై లీటర్ కు రూ.25.72 డీజిల్ పై లీటరుకు 23.93 పెరిగాయని, ఈ ఐదు నెలల్లో 43 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా దోపిడీకి ఇది ఒక ఉదాహరణ అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బెజ్జం శ్రీకాంత్, దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల కాంగ్రెస్ నాయకులు %×చీఖజ% అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షేక్ బాషా, సొసైటీ అధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, ఎర్రుపాలెం టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, బోస్ గారు, కంచర్ల వెంకటనర్సయ్య, గాంధీ పదం అధ్యక్షులు రావూరి నాగబాబు ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, సూరంసెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంస్థలో విత్తనాలు ఎరువులు లభ్యం

### వికారాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మాసనగారి ముత్యం రెడ్డి



వికారాబాద్ జూన్ 11 ప్రజాపాలన బ్యూరో : రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు సహకార సంస్థలో అందుబాటులో ఉన్నాయని వికారాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మాసనగారి ముత్యం రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకే విత్తనాలు, ఎరువులు విక్రంయించబడునని వివరించారు. యూరియా రూ.266.50, డిఏపి రూ.1200, పెసర్లు 2 కిలోల బస్తాకు రూ. 197.70, మినుములు 4 కిలోల బస్తాకు రూ. 426, కందులు 2 కిలోల బస్తాకు రూ.185.40, వడ్లు ఆర్ఎన్ఆర్ రకం రూ. 837.75, సిపి, బయో సీడ్స్, విక్రమ్ కంపెనీల ద్వారా ఏడు రకాల మక్కలు అందుబాటులో ఉన్నాయి. మక్కల విత్తనాల ధరలకు వికారాబాద్ సహకార సంస్థలో సంప్రదించాలని సూచించారు. నేడు రెండవ శనివారం అయినప్పటికీ సహకార సంస్థ తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. రైతులు దళారుల వద్ద కొని మోసపోవద్దని హితవు పలికారు.

## బాలికల్లో నైపుణ్య వికాసానికి ఎఫ్ఎల్ఓ చేయూత

### చేవెళ్ళ ఎంపి సతీమణి సీతారంజిత్ రెడ్డి



వికారాబాద్ జూన్ 11 ప్రజాపాలన బ్యూరో : ఒక వైపు లాక్ డౌన్. పాఠశాలలు కొనసాగడం లేదు. తరగతులు కూడా ఆన్ లైన్ లో నిర్వహిస్తూ వుండటంతో పిల్లలు ముఖ్యంగా బాలికలు ఎటు వెళ్లకుండా ఇంట్లోనే వుంటూ.. స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు, ఇతర వ్యాపకాల్లో గడుపుతున్నారు. పల్లెల అభివృద్ధిలో తెలంగాణ ఆడబిడ్డలు ప్రధాన పాత్ర వహిస్తారని గ్రహించిన చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి సతీమణి సీతారంజిత్ రెడ్డి సహకారంతో బాలికల్లో పాఠశాల స్థాయి నుండే వారిలో నైపుణ్య వికాసానికి(స్కిల్ డెవలప్ మెంట్) ఉపయోగపడే కమ్యూనికేషన్ స్కిల్స్ వర్క్ షాప్ నిర్వహించడానికి ఎఫ్ఎల్ వో(ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్) సంస్థ ముందుకొచ్చింది. ఇందులోభాగంగా వికారాబాద్ జిల్లా ప్రభుత్వ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ నెల 7 నుండి11 వ తేదీ వరకు వర్క్ షాప్స్ చేపట్టారు. మొదట వీటిని జిల్లాలోని వికారాబాద్, పరిగి, కుల్కచర్ల మండలాల్లో ఆ పాఠశాలల హెడ్ మాస్టర్ ల పర్యవేక్షణలో నిర్వహించారు. నాలుగు రోజుల పాటు చేపట్టిన ఈ వర్కుషాప్స్ లో దాదాపు 200 మందికి పైగా విద్యార్థినులు పాల్గొన్నారు.వ్యక్తిత్వ వికాస రంగంలో దాదాపు 20 సంవత్సరాల అనుభవం కలిగిన అర్షియా, మంజుషాలచే వర్క్ షాప్స్ నిర్వహించినట్లు ఫిక్కీ ఛైర్ పర్సన్ ఉమా చిగురుపాటి తెలిపారు. అలాగే మూడు మండలాలకు చెందిన హెడ్ మాస్టర్స్ వెంకటయ్య, కృష్ణా రెడ్డి, కవితల నేతృత్వంలో ఈ వర్క్ షాప్స్ జరిగాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వచ్చినట్లు సీతా రంజీత్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్ లో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు కూడా ప్రతీ పల్లెలో నిర్వహించేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## అధైర్య పడకండి.. తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది



మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధికోవిడ్ బాధితులకు జడ్పీ చైర్మన్ లింగాల భరోసా.మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా బాధితులను పరామర్శించిన జడ్పీ చైర్మన్క1రోన సోకిందని అధైర్య పడవద్దని అన్ని విధాలుగా ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కరోనా బాధితులకు భరోసా కల్పించారు. శుక్రవారం మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా బాధితులను డాక్టర్ అనిల్ కుమార్ తో కలిసి పరామర్శించారు. కరోనా బాధితులు మనోధైర్యంతో ఉండాలని అధైర్య పడవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని వారికి తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ తో మాట్లాడుతూ ఇన్ వార్డు పేషెంట్ల వివరాలు ఎంతమంది ఉన్నారు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు, డాక్టర్ మనోరమ, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణు, మున్సిపల్ ఫోర్ లీడర్ యాన్నం శెట్టి వెంకటఅప్పారావు, రెండో వార్డు కౌన్సిలర్ ఇక్బాల్, టిఆర్ఎస్ పట్టణ బాధ్యులు కనుమురి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ యువజన నాయకులు నరేందర్ రెడ్డి, ముత్తవరపు ప్యారి,%యిజ% రెడ్డి, ఎం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



పరిగిజూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: ఏఐసీసీ అదేశాల మేరకు అడ్డగోలుగా పెరిగిన పెట్రోల్ , డీజల్ ధరలకు వ్యతిరేకంగా పెట్రోల్ బంకు ల ముందు నిరసన కార్యాక్రమము చేపట్టడం జరిగింది. వికారాబాద్ జిల్లా,దోమ మండల కేంద్రంలో గల పెట్రోల్ బంక్ ముందు నల్ల బ్యాడ్జ ల ను ధరించి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు...పెట్రోల్ మరియు డీజల్ కొరకు వచ్చిన వినియోగదారులను వారి అభిప్రాయము అడిగి తెలుసుకొని..నల్ల బ్యాడ్జ్ ను ధరించి మా నిరసన కు మద్దతు తెలపాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారులు పెట్రోల్ డీజిల్ ధరల పై తీవ్రమైన ఆగ్రహము వ్యక్తపరిచారు. కొవిడ్ కారణంగా ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే..దానికి తోడు ఇందనము ధరలు పెరగడం కేంద్రప్రభుత్వ సామాన్యుడి పై కర్కషత్వమే ప్రదర్శించడం దురదృష్ట కరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా పతనమైన .విపరీతమైన పన్నులు వేసి అధికారికంగానే దోపిడీ చేస్తుందని అలాగేగత 7 సం: గా మోడీ ప్రభుత్వ ఇంధనం మీద వేసిన టాక్స్ విలువ సుమారు 40 లక్షల కోట్లు.. పేద వాన్ని కొట్టి పెద్దలకు సంతర్పణ చేయడము ప్రభుత్వ పనిగా పెట్టుకోవడము దురదృష్టకరం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,చాపల శ్రీనివాస్,చంద్రయ్య, బోయిని వెంకటయ్య, ఇక్కి శివకుమార్, జావేద్,దుద్యల మల్లేశ్ యాదవ్,గుండల్ రామచంద్ర రెడ్డి,గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## బోడుప్పల్ కార్పొరేషన్లు అభివృద్ధి పథంలో నడిపిస్తాం:మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జూన్11 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధి 10వ డివిజన్లోని న్యూహేమ నగర్ కాలనీలో 17.50 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైపు లైను, మెక్ డోవెల్ కాలనీ, నవోదయకాలనీ మరియు వెస్ట్ బాలాజి హిల్స్ కాలనీలలో సుమారు18 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణా పనులను స్థానిక కార్పొరేటర్ బోమ్మక్ సుగుణ బాలయ్య, మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, బోడుప్పల్ నగర టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు మహేశ్వరి కృపసాగర్, కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేశ్, చీరాల నరసింహా, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,కాటెపల్లి రామచంద్రా రెడ్డి, మోదుగుల శేఖర రెడ్డి, కొత్త చక్ర పాణి గౌడ్, గుర్రాల వెంకటేశ్ గౌడ్, జక్కుల రాములు, అలీం,10వ డివిజన్ అధ్యక్షులు వెల్లంకి శ్రీనివాస రావు, ప్రదానకార్యదర్శి బైర బోయిన మల్లేశ్, కోశాదికారి ఉన్నం వెంకటేశ్,ఉపాధ్యక్షులు లక్ష్మా రెడ్డి, కమిటి సభ్యులు నాగరాజు, నవీన్, చక్రవర్తి, న్యూ హేమ నగర్ కాలని అధ్యక్షులు ఓం ప్రకాష్, సభ్యులు డా.రాజు ,కేశవ రెడ్డి, రవి యాదవ్, మహేశ్, వీరన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నివారణ మందుల పంపిణీ

మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:సామూహిక ఫైలేరియా నివారణ మందుల పంపిణీ కార్యక్రమము రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశం మేరకు మధిర మండలంలోని మాటూరు పేట, దెందుకూరు, మధిర హాస్పిటల్స్ లో పనిచేసే వైద్య సిబ్బందికి ఫైలేరియా నివారణ సామూహిక మందుల పంపిణీ%వీణూ%కార్యక్రమంపై మధిర మండల ఆఫీస్ నందు అవగాహన కార్యక్రమం జరిగినది, ఈనెలాఖరులో ఈ కార్యక్రమం ఉంటుందని దీనిలో భాగంగా ప్రజలందరికీ బోదకాలు నివారణ లో భాగంగా %ఇజుజ% మాత్రలు, ఆల్బెండజోల్ మాత్రలు ఒకే సారీ వేసే కార్యక్రమం జరుగుతుందని మధిర మండల వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పుష్పలత గారు సంయుక్తంగా తెలియపరిచారు... ఈ కార్యక్రమం ఆరోగ్య పర్యవేక్షకులు భాస్కర్ రావు, లంక కొండయ్య, శాంతి రాణి, మరియా రాణి, వైద్య సిబ్బంది సంఖ్య సంధ్య పద్మావతి, సి హెచ్ పి రాజ్యలక్ష్మి ,శోభారాణి సరస్వతి ,భారతమాత, నాగమణి, సునీల రాణి, విజయలక్ష్మి ,విజయ ,ఆశా కార్యకర్తలు సుజాత ,శ్రీదేవి పాల్గొన్నారు.



# బిసి నోట్‌బుక్



ఉదాహరణకు 2200 పార్లమెంట్ సీట్లు ఏర్పడితే మహిళా రిజర్వేషన్లు 50 శాతం కల్పించినప్పుడు 1100 మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికవుతారు. ఓబీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 1100 మంది పార్లమెంట్ సభ్యులు అందులో 550 మంది బీసీ మహిళలు ఎన్నికవుతారు. అలాగే ఎస్సీలకు 16 శాతం రిజర్వేషన్ ప్రకారం 350 మంది అందులో 175 ఎస్సీ మహిళలు ఎన్నికవుతారు. అలాగే ఎస్టీలు 7-8 శాతం రిజర్వేషన్ల ప్రకారం 170 మంది పార్లమెంట్ సభ్యులు ఎన్నికవుతారు. అందులో 85 మంది ఎస్టీ మహిళలు ఎన్నికవుతారు. జనరల్ కేటగిరిలో ఎప్పటివలనే మిగతా స్థానాల్లో సగం మంది పురుషులు, సగం మంది మహిళలు ఎన్నికవుతారు. అలాగే రాష్ట్రాల శాసనసభలకు కూడా నాలుగు రెట్లు సీట్లు పెంచడం ద్వారా ప్రజాప్రాతినిధ్యం పెరుగుతుంది.

రాజ్యసభ ఎన్నడూ రద్దుకాదు. అలాగే రాష్ట్రాల శాసనమండలి ఎన్నడూ రద్దు కాకుండా రాజ్యాంగంలో సవరణలు చేయడం అవసరం. అప్పుడే కేంద్ర ప్రభుత్వం యొక్క పూర్తి అధికారం కాకుండా, ఫెడరల్ సిస్టంలో రాష్ట్రాలకు, కేంద్రాలకు మధ్య సంబంధాలు కొనసాగుతాయి. శాసనసభ రద్దయితే మొత్తం అధికారం కేంద్రానికి దఖలు పడకుండా ఆయా రాష్ట్రాల శాసనమండలి ద్వారా కొంత ఉపశమనం కలుగుతుంది.

ఇలా వికేంద్రీకృత పార్లమెంట్, చట్టసభల ప్రజాప్రాతినిధ్యం పెంచినప్పుడు జిల్లా పరిషత్‌లు ఉన్నప్పటికీ మండల పరిషత్‌ల కోసం, జడ్‌పిటీసి, ఎంపిటీసి వంటి ఎన్నికలు అంతగా అవసరం పడవు. సర్పంచ్‌లు, ఎంపిపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ కర్తవ్యాలను నిర్వర్తిస్తారనుకోవచ్చు. అలా స్థానిక సంస్థల వ్యవస్థ పూర్తి స్థాయి శాసనసభలవలె బలోపేతం అవుతాయి.

**ఆర్టికల్ 83: లోక్‌సభ, రాజ్యసభల కాలపరిమితి**

1) రాజ్యసభ రద్దుకావటం అనేది ఉండదు. ప్రతి రెండు సంవత్సరాల కొకసారి ఉన్న సభ్యులలో 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు (రిటైర్). ఇందుకు సంబంధించిన నిబంధనలను పార్లమెంటు రూపొందిస్తుంది.

2) మొదటిసారిగా సమావేశమైన తేదీ నుండి లోక్‌సభ కాలపరిమితి ఐదు సంవత్సరాలు. ఐదు సంవత్సరాల వ్యవధి పూర్తి అయిన వెంటనే లోక్‌సభ రద్దు అయినట్లుగా పరిగణింపబడుతుంది. అయితే, ఈ లోపుగా లోక్‌సభ రద్దు కాబడినట్లయితే, ఈ క్లాజు వర్తించదు.

అయితే, అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న సమయంలో ప్రత్యేక శాసనం ద్వారా లోక్‌సభ కాలపరిమితి పొడిగింపబడవచ్చు. (ఏక సమయంలో ఒక సంవత్సరానికి మించి పొడిగించరాదు). అటువంటి సందర్భాలలో అత్యవసర పరిస్థితి రద్దు అయిన తేదీ నుండి ఆరు నెలలకు మించి లోక్‌సభ పొడిగింపబడరాదు. (అనగా అత్యవసర పరిస్థితి రద్దు అయిన తేదీ నుండి ఆరు నెలల లోపల లోక్‌సభకు తప్పని సరిగా ఎన్నికలు జరగాల్సి ఉంటుంది).

**ఆర్టికల్ 83: లోక్‌సభ, రాజ్య సభ కాల వ్యవధి**

1) రాజ్యసభ ఎప్పటికీ రద్దు కాదు. అయినప్పటికీ, రాజ్యసభ సభ్యుల సంఖ్య 3వ వంతు సభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకు పదవీ విరమణ చేస్తారు. ఈ పదవీ విరమణ పార్లమెంట్ చేయు చట్టంలోని షరతుల ప్రకారం జరుగుతుంది.

**ఆర్టికల్ 84: పార్లమెంట్ సభ్యుల అర్హతలు**

1) ఈ క్రింది అర్హతలు లేని వ్యక్తి పార్లమెంట్ సభ్యత్వానికి అర్హుడు కాదు.

ఎ) భారత పౌరసత్వం, మూడవ షెడ్యూలులో ఉదహరించిన నమూనాలో ఎన్నికల కమిషన్ అధికారి ముందు ప్రమాణం చేసి ఉండుట.

బి) రాజ్యసభ సభ్యత్వానికైతే వయసు 30 సంవత్సరాలకు తగ్గరాదు. లోక్‌సభ సభ్యత్వానికైతే వయసు 25 సంవత్సరాలకు తగ్గరాదు.

సి) పార్లమెంట్ చట్టపరంగా నిర్ణయించే ఇతర అర్హతలు.

**ఆర్టికల్ 85:** పార్లమెంట్ సమావేశాల ముగింపు, రద్దు

**ఆర్టికల్ 86:** లోక్‌సభ, రాజ్యసభ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించే రాష్ట్రపతికి గల హక్కు, ఉభయ సభలకు సందేశాలను పంపించే హక్కు.

**ఆర్టికల్ 87:** రాష్ట్రపతి విశేష ప్రసంగం

**ఆర్టికల్ 88:** ఉభయసభలలో మంత్రులకు అటార్నీ జనరల్ ప్రసంగించే హక్కు

**ఆర్టికల్ 89:** పార్లమెంట్ అధికారులు, రాజ్యసభ ఛైర్మన్, డిప్యూటి ఛైర్మన్

**ఆర్టికల్ 90:** రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్, రాజీనామా, తొలగింపు ఇతరత్రా ఆ హోదాలో ఖాళీ

**ఆర్టికల్ 91:** డిప్యూటీ ఛైర్మన్, ఛైర్మన్‌గా వ్యవహరించుట

**ఆర్టికల్ 92:** ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, వారి తొలగింపును ఉద్దేశించిన తీర్మానం చర్చనీయాంశమైనపుడు వారు రాజ్యసభా సమావేశానికి అధ్యక్షత వహించరాదు.

**ఆర్టికల్ 93:** స్పీకర్, డిప్యూటీ స్పీకర్: లోక్‌సభ

# సుప్రీంకోర్టు ఏర్పాటు, నిర్మాణం

## యూనియన్ న్యాయ వ్యవస్థ (సుప్రీంకోర్టు)

## భారత రాజ్యాంగం ఆర్టికల్ 124

### సుప్రీంకోర్టు ఏర్పాటు, నిర్మాణం

1) భారతదేశానికి ఒక సుప్రీంకోర్టు ఉంటుంది. సుప్రీంకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి మరొక ఏడుగురు న్యాయమూర్తులుంటారు. అయితే న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంటు హెచ్చించవచ్చు. (2009లో జరిగిన చట్ట సవరణ ద్వారా మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 30కి పెంచబడింది.).

2) సుప్రీంకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. ఆ విధంగా నియమించుటకు ముందుగా తాను ఉచితమని భావించినట్లయితే సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తుల అభిప్రాయాలను రాష్ట్రపతి పరిగణనలోనికి తీసుకోవచ్చు. 65 సంవత్సరాల వయసు వచ్చు వరకు న్యాయమూర్తులు తమ పదవులలో కొనసాగుతారు.

అయితే, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మినహా మిగిలిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకంలో రాష్ట్రపతి ప్రధాన న్యాయమూర్తిని తప్పనిసరిగా సంప్రదించి తీరాలె.

అదే సందర్భంలో –

ఎ) రాష్ట్రపతికి రాజీనామా పత్రం పంపుట ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరయినా వైదొలగవచ్చు.

బి) క్లాజు (4)లో ఉదహరింపబడిన విధానాన్ని అనుసరించి సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించవచ్చు.

2-ఎ) సుప్రీంకోర్టు న్యాయమూర్తి యొక్క వయస్సును నిర్ధారించుటకు ఒక ప్రత్యేక అధారిటీని పార్లమెంటు ఒక శాసనం ద్వారా ఏర్పాటు చేయవచ్చు.

3) సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరింపబడు వ్యక్తి భారతీయుడై ఉండాలె. అంతేగాక, ఈ క్రింది అర్హతలను కూడా కలిగి ఉండాలె.

ఎ) ఏదయినా హైకోర్టు లేక ఒకటి కన్న ఎక్కువ హైకోర్టులలో కనీసం ఐదు సంవత్సరాలు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలె (లేదా)

బి) ఏదైనా హైకోర్టు లేక ఒకటి కన్న ఎక్కువ హైకోర్టులలో కనీసం పది సంవత్సరాలు న్యాయవాద వృత్తిలో ఉండాలె (లేదా)

సి) విశిష్టమైన న్యాయశాస్త్రవేత్త అని రాష్ట్రపతి భావించిన వ్యక్తి.

**వివరణ:** రాజ్యాంగం అమలులోనికి రాకపూర్వంగాని లేక ఆ తర్వాత గాని దైనా భారత భూభాగంపై విచారణాధికారం గల హైకోర్టు కూడా ఈ ఆర్టికల్ క్రింద హైకోర్టుగా పరిగణింపబడుతుంది. అడ్వకేట్‌గా పనిచేసిన కాలాన్ని లెక్కించటంలో సదరు అడ్వకేట్ జిల్లా జడ్జిగా పనిచేసిన యెడల, ఆ కాలం కూడా పరిగణనలోనికి తీసుకొన బడుతుంది.

4) ఎవరైనా సుప్రీంకోర్టు న్యాయమూర్తి అసమర్థుడు, అనుచిత ప్రవర్తనాపరుడు అయినట్లయితే అటువంటి న్యాయమూర్తిని తొలగించు అధికారం పార్లమెంటుకు కలదు. అటువంటి న్యాయమూర్తిని తొలగించు తీర్మానం లోక్‌సభ మరియు రాజ్యసభలలో సభకు హాజరైన సభ్యులలో మూడింట రెండువంతులమంది బలపరచవలెను. అదే సందర్భంలో ఆ విధంగా తీర్మానాన్ని బలపరచిన వారి సంఖ్య లోక్‌సభ మరియు రాజ్యసభలలో సభకు హాజరైన సభ్యులలో మూడింట రెండువంతులమంది బలపరచవలెను. అదే సందర్భంలో ఆ విధంగా తీర్మానాన్ని బలపరచిన వారి సంఖ్య లోక్‌సభ మరియు రాజ్యసభల లోని మొత్తం సభ్యుల సంఖ్యలో సగంకన్నా ఎక్కువగా ఉండవలెను. తరువాత ఆ తీర్మానాన్ని రాష్ట్రపతికి పంపవలెను. అప్పుడు రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు.

5) క్లాజు (4) క్రింద న్యాయమూర్తి యొక్క అనుచిత ప్రవర్తన, అసమర్థతలను నిర్ధారించు విధానము, వాటిపై పరిశీలన చేయుట, వారిని తొలగించుటకు తీర్మానమును ప్రవేశపెట్టు విధానము మొదలైన అంశాలకు సంబంధించిన విధి విధానాలను నియంత్రిస్తూ పార్లమెంటు నిబంధనలను రూపొందించు కొనవచ్చు.

6) సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించబడిన వ్యక్తి తన అధికార బాధ్యతలను స్వీకరించుటకు ముందు ప్రమాణం చేయవలసి ఉంటుంది. రాష్ట్రపతి ఎదుటగాని లేక ఆయనచేత నియమించబడిన అధికారి ఎదుటగాని ప్రమాణం చేయవలసి ఉంటుంది. ప్రమాణ పత్రము నమూనా మూడవ షెడ్యూలులో ఉంటుంది.

7) సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి, ఆ తర్వాత భారతదేశంలో ఏ న్యాయస్థానం లేదా అథారిటీ ఎదుట అడ్వకేట్‌గా వ్యహరించరాదు.

**వివరణ:** "భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికి దశాబ్దాలు గడిచాయి. అయినా ఈ దేశంలో కోట్లాదిమంది ప్రజలు ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే జీవిస్తున్నారు. అలాంటి ప్రజలకు న్యాయాన్ని అందించు బాధ్యత చట్ట సభలు, పరిపాలనా వ్యవస్థ న్యాయ వ్యవస్థలదే. ముఖ్యంగా రాజ్యాంగంలో ఉదహరించిన మూడు అంగాలలో, న్యాయ వ్యవస్థ పాత్ర ప్రధానమైనది.

జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌లు, జూనియర్, సీనియర్ సివిల్ జడ్జీలు, జిల్లా న్యాయాధికారులు, హైకోర్టు మరియు సుప్రీంకోర్టు జడ్జీలదే ఈ బాధ్యత. కొంతకాలం క్రితం భారత రాష్ట్రపతి డా॥ ఎ.పి.జె. కలాం గారు మరియు ప్రధానమంత్రి డా॥ మన్మోహన్ సింగ్‌గారు న్యాయ వ్యవస్థ పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు కూడా న్యాయ వ్యవస్థ, మిగిలిన రెండు వ్యవస్థ (పాలనా వ్యవస్థ, శాసనిక వ్యవస్థ)లవలెనే, భ్రష్టు పట్టిపోయిందని అనుకోవటం అక్కడక్కడా జరుగుతోంది. జవాబుదారీ తనం లేకపోవటం మరియు అవినీతి అనే విషపుటేళ్ళు న్యాయ వ్యవస్థను పట్టి పీడిస్తున్నట్లు ఏ పరిశీలకుడికైనా ఇట్టే అర్థమవుతుంది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## నిరంతరంగా రేషన్ కార్డులకు దరఖాస్తు ప్రక్రియ



మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ త్వరలోనే అర్హులందరికీ ఆహార భద్రత కార్డులు. తహసీల్దార్ డి. సైదులుకొత్తగా రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకునే వారు, రేషన్ కార్డులో పిల్లల పేర్లు చేర్పులు, మార్పులు చేసుకునేవారు మీ సేవ సెంటర్లో దరఖాస్తులు సమర్పించాలని తాసిల్దార్ సైదులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు.అర్హులను గుర్తించి అధికారులు ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తారని తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తు తాసిల్దార్ కార్యాలయం వస్తాయని, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రాథమిక విచారణ జరిపి దరఖాస్తులను తాసిల్దార్ సమర్పిస్తారని కాబట్టి ఎవరూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి:కాంగ్రెస్ ధర్నా



మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీఅఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ల వద్ద ధర్నా కార్యక్రమం జరిగిందిమధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్ మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రజల పై పెనుభారం మోపుతూ డీజిల్, పెట్రోల్, గ్యాస్ వంట నూనెల ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజలపై పెను భారం మోపుతున్నారు అన్నారు.ఒక్కపక్క ప్రజలు కరోనా తో లాక్ డౌన్ విధించి అల్లాడుతుంటే నరేంద్రమోదీ విపరీతంగా ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని, ఇప్పటికైనా నరేంద్రమోదీ కళ్ళు తెరచి పెట్రోల్,డీజిల్ గ్యాస్ వంట ధరలు వెంటనే తగ్గించాలి అని లేని పక్షంలో ప్రజలు తగిన సమయం లో తగిన బుద్ధి చెబుతారు అన్నారు... ఈ ధర్నా కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, దారా బాలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అద్దంకి రవి కుమార్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు, కోరం పల్లి చంటి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎస్కే జాకీర్ సైదా అల్లిపురం సర్పంచ్, పులి బండ్ల చిట్టిబాబు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, ఆవుల కిరణ్, గాంధీ పాద మండల అధ్యక్షులు, బోడేపూడి గోపి నాథ్, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు, మహమ్మద్ అలీ, సేవాదళ్ మండల అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్ ,ఎస్ టి, సెల్ మండలాధ్యక్షులు, బాలు నాయక్, గొల్లమందల శ్రీనివాస్, బుర్ర శ్రీను మైలవరపు చక్రి, గౌస్ ఉద్దీన్ జింకల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,





## కొనసాగుతున్న కాకతీయ కమ్మ సేవా సమితి వారి భోజన కార్యక్రమం

మధిర జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీసమాజంలో సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరు లో ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు...శుక్రవారం మధిరలో కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో దాత, కౌన్సెలర్ వంకాయలపాటి బాబు, అనురాధ దంపతులు కరొన భాధితులకు ఏర్పాటుచేసిన భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రంము లో కమ్మ సేవా సమితి నేతలు గడ్డం శ్రీనివాసరావు, చెరుకూరు నాగార్జున, చలసాని సుబ్బారావు, నరమనేని అనిల్, మెడ వెంకటేశ్వరావు, వాసిరెడ్డి శ్రీను, కౌన్సిలర్ వీరమాచినేని నాగ సులోచన పాల్గొన్నారు.

## ఇస్మార్ట్ సుందరి హీరోలకు ధీటుగా రికార్డులు బద్దలు..!



టాలీవుడ్ యంగ్ గ్లామర్ క్వీన్ నిధి అగర్వాల్. ఈ ఇస్మార్ట్ బ్యూటీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ముంబైలో సెటిల్ అయినటువంటి ఈ హైదరాబాదీ బ్యూటీ.. టైగర్ ష్రాఫ్ సరసన 'మున్నా మైకెల్' అనే సినిమాతో హీరోయిన్ గా సినీ ప్రయాణం ప్రారంభించింది. డెబ్యూ మూవీలో ఈ గ్లామర్ బ్యూటీని చూసి ప్రతి ఒక్కరు బాబోయ్ అదిరింది అనుకున్నారు. ఎందుకంటే ఫస్ట్ సినిమాలోనే అమ్మడి టాప్ టు బాటమ్ గ్లామర్ షో చేసేసింది. ఆ సినిమా ఆశించినంతగా ఆడలేదు. అలాగే వయ్యారికి అవకాశాలు కూడా రాలేదు. ఇక ఎలాంటి ఆలస్యం చేయకుండా నిధి 'సవ్యసాచి' సినిమాతో తెలుగులో అరంగేట్రం చేసింది.ఆ మూవీ కూడా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడు గ్యాప్ తీసుకొని మరీ 'మిస్టర్ మజ్ను' సినిమా చేసింది. ఆఖరికి ఈ సినిమా కూడా ఫ్లాప్. వరుసగా చేస్తున్న సినిమాలన్నీ బోల్తా కొట్టడంతో ఏం చేయాలో తెలియక మరో భారీ విరామం తీసుకొని అమ్మడు.. ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసింది. ఈ సినిమాలో మొత్తంగా అందాలు ఆరబోసి మొదటి హిట్ అందుకుంది. ఈ సినిమాతో తెలుగు యువతకు అమ్మడు గ్లామర్ క్వీన్ అయిపోయింది. అయితే సినిమాలు చేస్తోంది కానీ స్టార్డం అందుకోలేకపోతుంది. ఇదిలా ఉండగా.. తెలుగు సినిమాలు యూట్యూబ్ వేదికగా హిందీలో డబ్ అవుతుంటాయని తెలిసిందే. ఈ మధ్యకాలంలో తెలుగులో ఫెయిల్ అయినటువంటి సినిమాలు యూట్యూబ్ లో హిందీ వెర్షన్ కోట్లలో వ్యూస్ తెచ్చుకొని మిలియన్స్ రికార్డులు బ్రేక్ చేస్తున్నాయి.అయితే మామూలుగా హీరోయిన్స్ యూట్యూబ్ రికార్డులు బ్రేక్ చేయడం గురించి అరుదుగా వింటుంటాం. కానీ నిధి అగర్వాల్ అలా కాదు. తాను ఇప్పటివరకు చేసిన తెలుగు సినిమాలు అన్నింటితో యూట్యూబ్ లో రికార్డులు నమోదు చేసింది. హీరోయిన్స్ అంటే సాంగ్స్ తో యూట్యూబ్ రికార్డులు కొల్లగొట్టడం చూసాం. కానీ అమ్మడు నటించిన సినిమాలు హిందీ డబ్ వెర్షన్ లో వందల సంఖ్యలో మిలియన్స్ నమోదు చేస్తున్నాయి. ప్రస్తుతం నిధి నటించిన ఫస్ట్ మూవీ సవ్యసాచి 130మిలియన్స్ క్రాస్ చేయగా.. ఇక మిస్టర్ మజ్ను మూవీ 200 మిలియన్స్ కాగా.. నిధి ఫస్ట్ హిట్ ఇస్మార్ట్ శంకర్ మూవీ ఏకంగా 202 మిలియన్స్ క్రాస్ చేసి ముందంజలో ఉంది. ప్రస్తుతం ఈ విషయంలో నిధి కూడా హీరోలకు పోటీగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. అమ్మడి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ప్రస్తుతం నిధి పవన్ కళ్యాణ్ సరసన హరిహర వీరమల్లు సినిమా చేస్తుంది.

## మాజీ విశ్వసుందరి సుష్మితా సేన్ ఖరీదైన ఇంటిని చూశారా?



ఇల్లు చూసి మగువ కళాభిరుచి గురించి చెప్పేయొచ్చని అంటారు. ఇంటిని ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దుకోవడం అన్నది మగువ పని. ఆ మాటకొస్తే విశ్వసుందరిగా కథానాయికగా ఓ వెలుగు వెలిగిన సుష్మితాసేన్ అభిరుచి ఏ రేంజులో ఉంటుందో తన స్వగృహంలో అలంకరణ చూసి చెప్పగలం.సుష్మితా సేన్ తన ఇంటి గురించి అభిమానులకు ఇన్ స్టా వేదికగా క్రమం తప్పకుండా ఫోటోలు వీడియోలను పంచుకుంటారన్న సంగతి తెలిసిందే. సుష్ కు ఇద్దరు దత్త పుత్రికలు ఉన్నారు. రెనీ .. అలీసా తన వారసులు. సుష్మిత ప్రస్తుతం మోడల్ రోహ్మాన్ షాల్ తో సంబంధంలో ఉన్నారు. ముంబై వెర్సోవాలోని సుష్మిత సొంత ఇంటిలోనే వీరంతా నివసిస్తున్నారు. ఈ ఇల్లు ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దినది. ఈ నివాసం సకల సౌకర్యాలతో ఒక స్వర్గంలాంటిదని చెబుతారు. అలాగే కళలపై ఆమెకున్న ప్రేమ ఇంటి లోపలి అలంకరణలో ప్రతిబింబిస్తుంది.సుష్ ఇంట్లో జిమ్.. రీడింగ్ రూమ్.. వంట గది బాల్కనీ సహా ప్రతిదీ కళాత్మకంగా తీర్చిదిద్దినవి. ముఖ్యంగా తన లివింగ్ రూమ్ అలంకరణ మైమరిపిస్తుంది. ఒక అందమైన క్రిస్టల్ షాన్డిలియర్.. భారీ బుద్ధ పెయింటింగ్ .. ఇండోర్ పాకెట్ లో పెట్టిన మొక్కలు గదిలో అలంకరించి కనిపిస్తాయి. చెక్కతో తయారు చేసిన అంతస్తుల గదిలో తోలు కుషన్లతో ఆఫ్-వైట్ తోలు మంచాలు ట్రేలు ట్రింకెట్లతో అలంకరించబడిన విధానం మైమరిపిస్తుంది. కలప తో కాఫీ టేబుల్ కూడా ఆ గదిలో ఉంటుంది. గదిలో ఒక చెక్క పియానో కూడా ఉంది. దానిపై నలుపు బంగారు బుద్ధ బొమ్మ ఉంది.. ఫ్రేమ్డ్ కుటుంబ ఛాయాచిత్రాలతో పాటు.ఆమె భోజనాల గదిని చెక్క ఫర్నిచర్ కళాకృతులతో అలంకరించారు. ఒక చెక్క పురాతన క్యాబినెట్ గదిలో ఒక మూలలో ఉంటుంది. క్రిస్టల్ నక్షత్రాలతో కూడిన షాన్డిలియర్ ఎనిమిది సీట్ల డైనింగ్ టేబుల్ పైన వేలాడుతుంది. నలుపు - తెలుపు రంగులో భారీ పెయింటింగ్ కూడా గదిలో కనిపిస్తుంది. ఈ ప్రాంతం ఆట గదిగా కూడా విశాలంగా మార్చుకునే వెసులుబాటును కలిగి ఉంది.సుష్మితకు కళ పట్ల ఉన్న ప్రేమ గురించి మాట్లాడే సీటింగ్ ఏరియా.. కుమార్తె రెనీకి డాన్స్ స్టూడియోగా కూడానిచేస్తుంది. ఈ ప్రాంతం ఛాయాచిత్రాలు.. శిల్పాలు ఫోటో ఫ్రేమ్ లతో నిండి ఉంది. ఆఫ్-వైట్ మంచం సాధారణ ప్రదేశంలో సెంటర్ స్పాట్ గా ఉంటుంది. ఇక ఇక్కడ కూర్చునే ప్రదేశం రెనీకి డాన్స్ స్టూడియోగా కూడా పనిచేస్తుంది.సుష్మిత ఎల్లపుడూ ఫిట్ గా ఉండటానికి ఇష్టపడతారు. ఆమె బెడ్ రూమ్ తన జిమ్ కి కావాల్సినంతగా రెట్టింపు అవుతుంది. ఆమె ఒక వీడియోలో పైకప్పులో పొందుపరిచిన చెక్క ప్యానెల్లు కలిగి ఉంది. ఇది కొంతవరకు వాలుగా ఉంటుంది. గోడలలో ఒకదానిపై పుస్తకాలతో పేర్చబడిన ఒక చిన్న పుస్తకాల అర కనిపిస్తుంది. మెత్తటి దిండులతో ఉన్న తెల్లటి మంచం ఒక మూలగా ఉంది. ఆమె నైట్ స్టాండ్ పై మంచం పక్కన ఒక దీపం వెలుగుతూ కనిపిస్తుంది. గదిలో ఒక క్యాబినెట్ కూడా ఉంటుంది. తన గదిలో ఆమె తన వర్క్బ్రషన్ ను ఒక చెక్క బల్లపై ఐమాక్ తో కలిగి ఉంది.సుష్మిత ఆరోగ్యంగా ఉండటానికి ఇష్టపడతారు .. ఆమె పడకగది తన వ్యాయామ స్టూడియోగా రెట్టింపు అవుతుంది. ఒక అందమైన దీపం ఆమె నైట్ స్టాండ్ పై మంచం పక్కన నిలుస్తుంది. కుటుంబం అంతా ఇక్కడ కలిసి సమయం గడుపుతుంది. రోహ్మాన్- అలీసా ఆ ఇంట్లో ఆడుతూ గడిపేందుకు ఇష్టపడతారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. గత ఏడాది డిస్నీ ం హాట్స్టార్ సిరీస్ %--%ఆర్య%--%తో సుష్మిత తిరిగి నటిగా ముఖానికి రంగులు వేసుకుంది. లైవ్ సెషన్లో రెండవ సీజన్లో ఎక్కువ భాగం తాను కనిపిస్తానని సుష్మిత తెలిపారు. చిత్రీకరణను తిరిగి ప్రారంభించడానికి ముందు సెకండ్ వేవ్ నుంచి సాధారణ స్థితి కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు.సుస్మిత ఇటీవల తన మిస్ యూనివర్స్ విక్టరీ 27 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. కిరీటం గెలుచుకున్న తరువాత ఆమె హిందీ చిత్ర పరిశ్రమలో చేరి బివి నెం .1 (1999)- సిర్ఫ్ తుమ్ (1999)- ఫిల్హాల్ (2002)- మెయిన్ హూన్ నా (2004)- మైనే ప్యార్ క్యూన్ వంటి చిత్రాలలో నటించింది. ఇప్పటికీ నటిగా కొనసాగుతోంది. అందాల పోటీలకు రాణులను తయారు చేసే శిక్షకురాలిగానూ సుష్మిత కొనసాగుతున్నారు.

## "పుష్ప" పై మరో ఎగ్జైటింగ్ గాసిప్.!



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "పుష్ప". క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ భారీ పాన్ ఇండియన్ చిత్రాన్ని రెండు పార్ట్స్ గా తెరకెక్కిస్తున్నారని తెలియడంతో ఈ చిత్రంపై మరింత ఆసక్తి నెలకొంది. అలా అనేక రకాల ఇంట్రెస్టింగ్ వార్తల నడుమ మరో ఎగ్జైటింగ్ గాసిప్ బయటకి వచ్చింది.దాని ప్రకారం ఈ చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ కు గాను మెగాస్టార్ చిరంజీవి చిన్న క్యామియో ఎంట్రీ ఇవ్వనున్నారని తెలుస్తుంది. మరి ఒకవేళ ఇదే కనుక నిజం అయితే థియేటర్స్ లో రచ్చ మామూలుగా ఉండదని చెప్పాలి. బన్నీకి చిరు పై ఎంత ప్రేమ ఉందో తెలిసిందే. అలాగే ఇది వరకు చిరు గత కొన్ని సినిమాల్లో అందులోని దేవిశ్రీ ఇచ్చిన సాంగ్స్ కే బన్నీ కనిపించాడు. మరి ఈసారి చిరు వంతు వచ్చిందేమో.. కానీ మరింత గ్రాండియర్ కోసం ఏమో కానీ ఇది కానీ నిజం అయితే మరో లెవెల్ రచ్చ ఉంటుందని చెప్పాలి. ఇది ఎంత వరకు నిజమో కాలమే నిర్ణయించాలి.

## బింబిసార' కోసం ఎన్టీఆర్ అంతకు మించి..!



ఒకప్పటితో పోల్చితే గత కొంత కాలంగా నందమూరి బ్రదర్స్ ఎన్టీఆర్ మరియు కళ్యాణ్ రామ్ ల మధ్య అనుబంధం మరింతగా పెరిగినట్లుగా అనిపిస్తుంది. గతంలోనూ ఇద్దరు సన్నిహితంగా ఉన్నా బయటకు మాత్రం వారి సన్నిహిత్యం కనిపించక పోయేది. కాని వీరిద్దరు ఒకరి సినిమాల్లో మరొకరి ఇన్వాల్వ్ మెంట్ తో ఈమద్య మరింత క్లోజ్ అయినట్లుగా అభిమానులకు కనిపిస్తున్నారు. కళ్యాణ్ రామ్ ను హీరోగా సక్సెస్ లతో నిలబెట్టేందుకు ఎన్టీఆర్ తనకు సాధ్యం అయినంత వరకు సాయంగా నిలుస్తున్నాడు. అంతే కాకుండా తన ప్రతి సినిమా నిర్మాణ వ్యవహారంలో ముందు ముందు కళ్యాణ్ రామ్ ను ఇన్వాల్వ్ చేయబోతున్నట్లుగా కొరటాల శివ సినిమా ద్వారా చెప్పకనే చెప్పాడు.ఇక కళ్యాణ్ రామ్ ప్రస్తుతం 'బింబిసార' అనే భారీ పౌరాణిక చిత్రంను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా కోసం కళ్యాణ్ రామ్ అన్ని రకాలుగా చాలా కష్టపడుతున్నాడు. అందుకే అన్న కోసం ఎన్టీఆర్ తనవంతు సహకారంను అందించేందుకు ముందుకు వస్తున్నాడట. ఇండస్ట్రీ వర్గాల ద్వారా అందుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్టీఆర్ బింబిసార స్క్రిప్ట్ ను ఒకటికి రెండు సార్లు విని పలు మార్పులు చేర్పులు సూచించాడట. దానికి తోడు సినిమాలోని పలు సన్నివేశాల విషయంలో కూడా ఎన్టీఆర్ సూచనలు చేసినట్లుగా చెబుతున్నారు.సినిమాకు సంబంధించి మరో కీలక విషయం ఏంటీ అంటే ఈ ఈసినిమా కోసం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నాడట. సినిమా ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలు కాబోతుందట. అలా మొదలు అయిన సినిమా ప్రేక్షకులను ఓ రేంజ్ కు తీసుకు వెళ్లబోతుందట. సినిమా మద్య మద్యలో కూడా ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఉంటుందని అంటున్నారు. ఇక విడుదల సమయంలో సహజంగానే ఎన్టీఆర్ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుంది. మొత్తానికి బింబిసార కోసం ఎన్టీఆర్ అంతకు మించి అన్నట్లుగా తన సహకారంను అందించబోతున్నాడు.

## లక్ అంటే ఈ 'మినీ' హీరోదే



తను నేను సినిమాతో హీరోగా పరిచయం అయిన దివంగత దర్శకుడు శోభన్ తనయుడు సంతోష్ శోభన్ కు ఇన్నాళ్లకు దశ తిరిగినట్లయ్యింది. 2015 లో మొదటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ యువ హీరో ఇన్నాళ్ల తర్వాత బిజీ అయ్యాడు. ఇటీవల యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో వచ్చిన ఏక్ మినీ కథ సినిమా కు మంచి స్పందన వచ్చింది. నటుడిగా సంతోష్ మంచి మార్కులను దక్కించుకున్నాడు. అందుకే ఆయన మరిన్ని సినిమా ఆఫర్లు దక్కించుకున్నాడు. ఇప్పటికి ఇప్పుడు ఆయన చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి. మరో రెండు మూడు చర్చల దశలో ఉన్నాయి.ప్రస్తుతం యూత్ ఆడియన్స్ లో మంచి క్రేజ్ ఉన్న దర్శకుడు మారుతి. యూవీ క్రియేషన్స్ వారు మారుతి దర్శకత్వంలో సంతోష్ శోభన్ హీరోగా ఒక సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిన ఈ సినిమా ను కేవలం నెలన్నర రోజుల్లో ముగించేయబోతున్నట్లుగా చెబుతున్నారు. ఇదే ఏడాది లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. సంతోష్ కెరీర్ పై ప్రభాస్ ప్రత్యేక శ్రద్దను కనబర్చుతున్నాడు. తన వర్షం సినిమాకు దర్శకుడు అయిన శోభన్ తనయుడు సంతోష్ అవ్వడం వల్ల ప్రభాస్ ప్రత్యేక కేర్ అనే విషయం అందరికి తెల్సిందే.రామ్ చరణ్ మరియు ప్రభాస్ లు ఏక్ మినీ కథ సినిమాకు ప్రమోటర్స్ గా వ్యవహరించారు. ఇద్దరు సినిమాను ప్రమోట్ చేసి హీరో స్థాయిని పెంచారు. దాంతో ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. మారుతి దర్శకత్వంలోనే కాకుండా నందిని రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమాను కూడా సంతోష్ చేస్తున్నాడు. బడా నిర్మాతలు మరియు పెద్ద దర్శకులు ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ సంతోష్ కు పిలిచి మరీ ఆఫర్లు ఇస్తున్న ఈ సమయంలో లక్ అంటే సంతోష్ దే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## 'సర్కారు వారి పాట' అప్డేట్స్ పై మేకర్స్ క్లారిటీ..!




కరోనా మహమ్మారి ఫస్ట్ వేవ్ కారణంగా తెలుగు ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు జరిగాయి. ప్రస్తుతం కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తి చెందుతుండటంతో ఇండస్ట్రీలో మళ్లీ సినిమా కష్టాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన అన్ని సినిమాలు వాయిదా పడగా.. మరికొన్ని సినిమాలు షూటింగ్స్ ఆపేసి ఇంట్లో కూర్చొనే పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమయంలో ఏ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనేది చెప్పడం చాలా కష్టం. అసలు షూటింగ్స్ చేయడమే కష్టంగా కనిపిస్తుంది. కానీ తాజా సమాచారం ప్రకారం.. దేశంలో కరోనా ప్రభావం తగ్గుముఖం పడుతుండటంతో సినిమా షూటింగ్స్ త్వరగా ప్రారంభించే దిశగా మేకర్స్ ఆలోచన చేస్తున్నారు.అయితే సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న 'సర్కారు వారి పాట' సినిమా మేకర్స్ కూడా త్వరలోనే షూటింగ్ ప్రారంభించాలని షెడ్యూల్ రెడీ చేస్తున్నారట. ఇప్పటికే సర్కారు వారి మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల అవుతుందని మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ తాజాగా ఈ సినిమా సంక్రాంతి కాకుండా ఈ ఏడాది చివరిలోనే విడుదల చేసే ప్లాన్ లో మహేష్ ఉన్నట్లు టాక్ నడుస్తుంది. ఎందుకంటే వచ్చే ఏడాది కోసం ఆల్రెడీ మహేష్ త్రివిక్రమ్ సినిమాను లైన్ లో పెట్టేసాడు. అందుకే వీలైనంత త్వరగా సర్కారు పాట ఫినిష్ చేసేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇటీవలే సర్కారు వారి పాట షూటింగ్ జులైలో ప్రారంభం కథనాలు వినిపించాయి. ఈ సినిమాలో మహేష్ పూర్తిగా న్యూ లుక్కులో కనిపించనున్నాడు. మొన్నే అప్డేట్స్ వస్తాయని ఫ్యాన్స్ ఆశించారు. ఆ విషయంలో అభిమానులకి నిరాశే మిగిలింది. కానీ తాజాగా సూపర్ స్టార్ సర్కారు వారి చిత్రబృందం నుండి అధికారికంగా ఓ కబురు పంపారు. ఏంటంటే.. "సర్కారు వారి పాట షూటింగ్ మొదలైన వెంటనే అప్డేట్స్ ఇవ్వడం స్టార్ట్ చేస్తాం. అంతవరకూ అందరూ జాగ్రత్తగా ఉండండి.. కోవిడ్ ప్రోటోకాల్ పాటించండి" అంటూ పిలుపునిచ్చారు. ఆశ్చర్యం అనిపించినా మేకర్స్ ఇచ్చిన అప్డేట్ మాత్రం ఇదే. కాబట్టి సర్కార్ అప్డేట్స్ కోసం ఇంకొంతకాలం ఆగాల్సిందే. ఈ సినిమాలో కీర్తిసురేష్ హీరోయిన్ కాగా.. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ - 14రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ తో పాటు మహేష్ కూడా నిర్మిస్తున్నాడు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989